నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం
మార్కాపురం
బాపట్ల
సోమవారం 5 జనవరి 2026 పేజీలు 8




## నీతులు మానుకోండి

వైసిపి దిగజారుడు విమర్శలు సిగ్గుచేటు
జగన్ పాలనలో దళితులపై అనేక దాడులు
వెలిగొండ జాతికి అంకితం చేసి మోసం
పొదిలి ఘటనలో ఎస్ఐపై వేగవంత చర్యలు
మీడియాతో మంత్రి డాక్టర్ స్వామి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : వైసిపి నేతలు నీతులు చెప్పడం మానుకోవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి ఎద్దేవా చేశారు. ఆదివారం ఒంగోలుకు వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడారు. అసత్య విమర్శలు, ఆరోపణలు చేస్తూ వైసిపి నేతలు నీచ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇటీవల పొదిలిలో జరిగిన ఆర్యవైశ్యుని దాడి ఘటనను రాజకీయం చేయడం సిగ్గుచేటు అన్నారు. కారణాలు ఏమైనా ఎస్ఐపై వేగవంతంగా ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకుంటూ ఎస్ఐను విఆర్‌కు పంపడం జరిగిందన్నారు. గత ఐదేళ్ళ జగన్ పాలనలో దళితులపై ఎన్ని దాడులు జరిగాయో మనం చూశామన్నారు. మాస్క్ అడిగినందుకు డాక్టర్‌ను పిచ్చోడిని చేసి, ఇసుకను అడిగినందుకు వ్యక్తి గుండు కొట్టించి, ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించిన ప్రతి ఒక్కరికి జగన్ స్టైల్‌లో ట్రీట్‌మెంట్ ఇచ్చిన ఘటనలు రాష్ట్ర ప్రజలెవ్వరూ మరిచిపోలేదన్నారు. ప్రోటోకాల్ విషయంపై వైసిపి నేతలు మాట్లాడటం సిగ్గుచేటని మిగతా 6లో

దివ్యాంగుల సంక్షేమం, అభివృద్ధికి

# కూటమి కృషి

జిల్లాలో హాస్టళ్ళు నిర్మించేందుకు చర్యలు
ఘనంగా లూయిస్ బ్రెయిలీ 217 జయంతి వేడుకలు
నివాళులర్పించిన మంత్రి డాక్టర్ స్వామి
విద్యార్థులకు ల్యాప్‌ట్యాప్‌లు పంపిణీ





ఒంగోలు, మేజర్‌న్యూస్: దివ్యాంగుల సంక్షమానికి రాష్ట్ర ప్రభుత్వం అంకితభావంతో పని చేస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక, దివ్యాంగుల సంక్షమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి చెప్పారు. లూయిస్ బ్రెయిలీ 217వ జయంతిని పురస్కరించుకుని ఆదివారం కలెక్టరేట్‌లో జరిగిన రాష్ట్రస్థాయి వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షమశాఖ డైరెక్టర్ బి.రవిప్రకాష్‌రెడ్డి, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షమ సంస్థ చైర్‌పర్సన్ గుడిపూటి నారాయణస్వామి, జిల్లా రెవెన్యూ అధికారి బి.చిన ఓబులేసు, దివ్యాంగుల సంక్షమ శాఖ సహాయ సంచాలకులు సి.హెచ్.సువార్త, ఇతర ప్రముఖులతో కలిసి ముందుగా కలెక్టరేట్ వద్ద ఉన్న బ్రెయిలీ విగ్రహానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం కలెక్టరేట్లో నిర్వహించిన వేడుకల్లో మంత్రి మాట్లాడుతూ బ్రెయిలీ స్ఫూర్తితో దృష్టి లోపం, ఇతర దివ్యాంగుల సంక్షమానికి తమ ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఇంద్రధనస్సు లాంటి 7 వరాలను ఏకంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దివ్యాంగుల కోసం ప్రకటించారన్నారు. జిల్లాలో దివ్యాంగుల కోసం హాస్టళ్ళు నిర్మించేందుకు అవసరమైన స్థలం కేటాయించాలని మిగతా 6లో




# బిపిఎస్.. ఊహూ?!

ముందుకు రాని నిర్మాణదారులు, అరకొరగా దరఖాస్తులు
నగరంలో సుమారుగా ఆరు వేల వరకు నిర్మాణాలు
ఇప్పటి వరకు కేవలం 534 మాత్రమే దరఖాస్తులు
మూడు వేల మందికి నోటీసులు, భవనాలకు రెడ్ మార్కులు
బిపిఎస్.. ఎల్ఆర్ఎస్‌పైనే అధికారుల ఫోకస్

ఒంగోలు నగరంలో అనధికార నిర్మాణాల క్రమబద్ధీకరణకు నిర్మాణదారులు ఆసక్తి చూపడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం అక్రమ భవనాల క్రమబద్ధీకరించుకునేందుకు బిపిఎస్ (బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం-2025)ను ప్రకటించింది. అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలను సక్రమం చేసుకునేందుకు ఈ పథకం ద్వారా ప్రభుత్వం అవకాశం కల్పించింది. అయితే, గతంలో టౌన్ ప్లానింగ్ అధికారుల అండదండలతోనే నగరంలో పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణాలు చేపట్టారు. అప్పట్లో పెద్ద ఎత్తున ముడుపులు చేతులు మారాయి. నిర్మాణాల సమయంలో అధికారులకు కాసుల వర్షం కురిపించారు. దీంతో మళ్లీ ఇప్పుడు బీపీఎస్ పేరుతో నిర్మాణాలను క్రమబద్ధీకరించుకోవడానికి డబ్బులు ఇచ్చుకోవడానికి నిర్మాణదారులు ఇష్టపడడం లేదు. తద్వారా బిపిఎస్ పథకానికి దరఖాస్తులు చేసుకునేందుకు ముందుకు రాకపోవడానికి కారణమనేది సుస్పష్టమవుతోంది. కానీ, అధికారులు మాత్రం నిర్మాణాలను క్రమబద్ధీకరించుకోక పోతే కూలగొడతామంటూ నోటీసులు జారీ చేస్తున్నా.. నిర్మాణదారుల నుంచి స్పందన అంతంత మాత్రంగానే ఉండడం గమనార్హం. 6 లో...



8 లో...

## కార్పొరేషన్‌కు కొత్త భవనం

వచ్చే నెలలో శంకుస్థాపనకు ఏర్పాట్లు
నిర్మాణానికి ఓకే చెప్పిన ఎమ్మెల్యే జనార్దన్
రూ.18 కోట్లతో నాలుగంతస్తుల నిర్మాణం



## అట్టహాసంగా దామచర్ల పూర్ణచంద్రరావు జన్మదిన వేడుకలు

కుటుంబ సభ్యుల మధ్య కేకు కట్ చేసి

శుభాకాంక్షలు తెలిపిన మంత్రి స్వామి, ఎమ్మెల్యే దామచర్ల, సత్య, కుటుంబ సభ్యులు, కూటమి నేతలు



8 లో...

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల





## పొగమంచులో రహదారులు

పర్చూరు, మేజర్‌న్యూస్: గత నాలుగు రోజుల నుండి కురుస్తున్న దట్టమైన మంచు కారణంగా వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి 8 గంటల నుండి మంచు తీవ్రత పెరగడంతో రహదారులు దృశ్యం మానస తగ్గిపోయి. ఎదురుగా వస్తున్న వాహనాలను గుర్తించలేక వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకు పడుతున్నారు. రాత్రి సమయాలలో మంచు తెరలు ఉండటంతో ఎదురుగా వస్తున్న వాహనాలను గుర్తించడం డ్రైవర్లకు కష్టతరంగా మారింది. మంచు కారణంగా దారి కనిపించక పోడంతో వాహన చోదకులు, నడిరోడ్డుపై పడిగాపులు కాయలసీ వస్తోంది. సాధారణ గంటలలో చేరాల్సిన ప్రయాణం. రెండు మూడు గంట లు ఆలస్యం అవుతుంది. నిత్యవసర వస్తువులు పాలు కూరగాయలు తరలి ంచే వాహనాలు వ్యాపారస్తులకు. వద్దకు సకాలంలోచేరక పోవడంతో, ఇటు వినియోగదారులు అటు వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.




## కరణం వెంకటేష్‌కు శుభాకాంక్షలు

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల వైఎస్సార్సీపీ ఇంచార్జి కరణం వెంకటేష్ బాబును రామకృష్ణపురం క్యాంపు కార్యాలయంలో చీరాల నియోజకవర్గ వైఎస్సార్సీపీ మేధావుల సంఘం అధ్యక్షులు తేళ్ళ రాంబాబు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కరణం వెంకటేష్ బాబు చేతుల మీదుగా కేక్ కట్ చేయించి, నూతన సంవత్సర సందర్భంగా దేవుని వాగ్దానాన్ని తేళ్ళ రాంబాబు అందజేశారు. రైతు విభాగం నాయకు లు కావూరి రమణారెడ్డి, మందా గిరీష్ తో పాటు పలువురు వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు విబ్జీ రాంజీపై అవగాహన, గ్రామసభలు



కొమరోలు, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం ఎన్ఆర్ఈజీఎస్ పథకం పేరును విబ్జి రాంజీగా మార్చిన నేపథ్యంలో పథకం గురించి అవగాహన పరచటానికి అన్ని గ్రామపంచాయతీలలో నేడు అనగా 5-1-2026 న పంచా యతీరాజ్ కమి షనర్ ఆదే శాల మేరకు గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఇన్చార్జి ఎంపీడీవో జెసి చెన్నారావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన తెలియజేస్తూ అన్ని గ్రామపంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు ప్రజాప్రతినిధులకు, గ్రామ ప్రజలకు, ఉపాధి కూలీలకు సమా చారం అం దించి సోమవారం నాడు 14 గ్రామపంచా యతీలలో గ్రామసభలు నిర్వహి ంచాలని ఆయన తెలియజేశారు. ప్రజలు ఈ గ్రామ సభలను వినియోగిం చుకుని చట్టంపై అవగాహన పెంపొందించుకోవాలని ఆయన తెలియజేశారు.

## నేడు తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ క్లినిక్



కారంచేడు, మేజర్‌న్యూస్: కారంచేడు తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ డేలో భాగంగా రెవెన్యూ క్లినిక్ నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ నాగరాజు తెలిపారు. భూ సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం నిర్వహిస్తుం దని భూ సంబంధిత సమస్యలన్నిటికీ చక్కటి పరిష్కారం లభిస్తుందని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో పాల్గొని తమ భూ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు.

# రాయల్ గ్రీన్ రిసార్ట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణ ప్రజలకు, ప్రయాణికులకు ఆహ్లాదకరమైన వినోదాన్ని, విరామాన్ని అందించేందుకు గిద్దలూరు - ఒంగోలు హైవేపై చెర్లోపల్లి సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'రాయల్ గ్రీన్ రిసార్ట్' ఆదివారం వైభవంగా ప్రారంభమైంది. గిద్దలూరు పట్టణానికి చెందిన బిల్డర్ తురిమెల్ల సురేష్ ఈ రిసార్ట్‌ను అత్యున్నత ప్రమాణాలతో నిర్మించగా ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి రిసార్ట్‌ను ప్రారంభించారు. అనంతరం రిసార్ట్ ప్రాంగణాన్ని పరిశీలించి అక్కడ ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు. గిద్దలూరు వంటి ప్రాంతాల్లో ప్రజలు తమ కుటుంబ సభ్యులతో కలిసి సమయాన్ని గడపడానికి, ఆహ్లాదకరమైన వాతావరణం కోసం ఎదురుచూస్తుంటారని, అటువంటి వారి కోసం రాయల్ గ్రీన్ రిసార్ట్ ఒక చక్కని వేదిక అవుతుందని అన్నారు. పట్టణ కాలుష్యం, శబ్ద కాలుష్యానికి దూరంగా, పచ్చని ప్రకృతి మధ్య ఈ రిసార్ట్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. ఇలాంటి నూతన నిర్మాణాలు రావడం వల్ల స్థానికంగా ఉపాధి అవకాశాలు మెరుగుపడటమే కాకుండా, ప్రాంత అభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు. నాణ్యమైన సేవలు అందిస్తూ వినియోగదారుల మనసు గెలవాలని కోరుకుంటూ, నిర్వాహకులు తురిమెల్ల సురేష్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఆధునాతన వసతులు, రుచికరమైన ఆహారం, ఆహ్లాదకరమైన పరిసరాలతో ఈ రిసార్ట్ గిద్దలూరు ప్రాంతంలో ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం నాయకులు, ప్రముఖులు, పాల్గొన్నారు.

## ఉగ్రను సన్మానించిన ఏఎంసి ఛైర్మన్లు






దర్శి, మేజర్‌న్యూస్: ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని ఉమ్మడి జిల్లాలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్లు ఘనంగా సన్మానించారు. డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి జిల్లా టిడిపి అధ్యక్షులుగా శనివారం పదవీ బాధ్యతలు చేపట్టారు ఆయనను ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని మార్కెట్ కమిటీ చైర్మన్ కలసి ఘనంగా సన్మానించారు దరిశి ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావులో డాక్టర్ ఉగ్రను కలిసి పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి. ముండ్లమూరు మేజర్ న్యూస్. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు పివిఎన్ మాధవ దృష్టికి ముండ్లమూరుకు చెందిన ఆదర్శ రైతు నల్లబోతు వేణుగోపాల్ తీసుకెళ్లారు. విజయవాడలో జరిగిన ఏపీ బీజేపీ కిసాన్ మోర్చా నిర్వహించిన సహజ రైతు సదస్సులో రైతు నేస్తం వెంకటేశ్వరరావుతో కలిసి రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎం మాధవ్ కి రైతు సమస్యల గురించి వేణుగోపాల్ తెలియజేశారు. మాధవన్ రైతు సమస్యలపై కేంద్రం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు వేణుగోపాల్ తెలిపారు.

## బాపట్ల డిసిసి అధ్యక్షునిగా మాజీ ఎమ్మెల్యే ఆమంచి

సూర్యప్రతినిధి, బాపట్ల



బాపట్ల ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతం దిశగా కీలక అడుగు పడింది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 41 మంది డీసీసీ మరియు నగర జిల్లా కాంగ్రెస్ అధ్యక్షలను నియమిస్తూ ఏఐసీసీ ఉత్తర్వులు జారీ చేసింది. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఆమోదంతోలి ఈ నియామకాలు చేపట్టినట్లు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నియామకాల్లో భాగంగా చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్‌ను బాపట్ల జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడిగా నియమిం చారు. జిల్లాలో పార్టీ కార్యకలాపాలను మరింత చురుకుగా తీసుకెళ్లడం, క్షేత్రస్థాయిలో పార్టీ బలాన్ని పెంచడం ఆయన ప్రధాన బాధ్యతగా ఉండనుందని కాంగ్రెస్ వర్గాలు పేర్కొన్నాయి. ప్రజాసంబంధాలు, సంస్థాగత అనుభవం కలి గిన నాయకుడిగా గుర్తింపు పొందిన ఆమంచి కృష్ణమోహన్ నియామకం ద్వారా బాపట్ల జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి కొత్త ఉత్సాహం రాను ందని పార్టీ నేతలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఉపసంచాలకులను సత్కరించిన గద్దె ఏడుకొండలు



పామూరు, మేజర్‌న్యూస్: ఆయుష్ శాఖ అభివృద్ధికి దారిదీపంగా నిలుస్తున్న ప్రాంతీయ ఉపసంచాలకులు డాక్టర్ పద్మజాతిని ఒంగోలులోని ఆయుష్ శాఖ కార్యాలయంలో ఆయుష్ శాఖ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గద్దె ఏడుకొండలు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయుష్ వైద్య విధానాలకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించడంలో అధికారుల పాత్ర కీలకమని డాక్టర్ పద్మజాతి పేర్కొన్నారు. ఆయుష్ శాఖను ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా పని చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. డాక్టర్ గద్దె ఏడుకొండలు మాట్లాడుతూ ఆయుష్ శాఖకు మార్గదర్శకత్వం వహిస్తున్న డాక్టర్ పద్మజాతి నాయకత్వం తమకు ప్రేరణగా నిలుస్తోందని నూతన సంవత్సరంలో ఆయుష్ వైద్య సేవలను మరింత విస్తరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.



## నాగయ్యకు నివాళులర్పించిన వరికూటి

అమృతలూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: అమృతలూరు మండలం ప్యాపర్రు గ్రామానికి చెందిన వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు అచ్చన నాగయ్య ఆదివారం ఉదయం స్వర్గస్తులైనారు. విషయం తెలుసుకున్న వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక బాబు అచ్చన నాగయ్య పార్థివ దేహాన్ని సందర్శించి ఘన నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు, అశోక బాబు తో పాటు పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు నాగయ్య పార్థివ దేహానికి నివాళులర్పించారు.



## పేరిరెడ్డి కవిత్వానికి ప్రశంస

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: గత మూడు రోజులుగా గుంటూరులో జరుగుతున్న మూడవ ప్రపంచ తెలుగు మహాసభలలో ఆదివారం జరిగిన కవిత శీర్షికలో ఇంకొల్లు మండల ఇడుపులపాడు విద్యాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాపట్ల జిల్లా శాఖ సంచాలకులు పిడపర్తి పేరి రెడ్డి కవిత్వాన్ని ప్రదర్శించారు. అతిధులు పేరిరెడ్డిని మహాసభలలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్, ఉపాధ్యాయులు పేరిరెడ్డిని అభినందించారు.

## గంగమ్మకు ప్రత్యేక పూజలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన గుంటి గంగాభవాని అమ్మ వారి దేవస్థానానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు ఆలయ పూజారి మెట్టెల బాలరాజు యాదవ్ అమ్మవారిని పట్టుకు వస్త్రాలు నిమ్మకాయల దండలు పలు రకాల పూలదండలతో ప్రత్యేక అలంకరణ చేశారు. ఆలయ అర్చకులు ప్రకాష్ రావు పంతులు కామేశ్వర శర్మ గోత్రనామాలు అర్చనలు చేశారు. వచ్చిన భక్తులతో గంగమ్మ దేవస్థానం వద్ద సందడి వాతావరణం నెలకొని కోలాహలంగా మారింది భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈవో నారాయణరెడ్డి రికార్డ్ అసిస్టెంట్ ప్రసాదు అన్ని ఏర్పాట్లు చేశారు.

# ఐక్యంగా ముందుకెళ్దాం

## సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలి: డాక్టర్ కామేపల్లి సీతారామయ్య
## కమ్మ సేవా సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ
### చదువు నిమిత్తం విద్యార్థులకు స్కాలర్షిప్‌లు పంపిణీ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆదివారం ఉదయం ఒంగోలు నగరంలోని బృందావనం ఫంక్షన్ హాల్ నందు ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం 2026 నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ ఆహ్లాదకర వాతావరణంలో జరిగింది. సుమారు ఉమ్మడి ప్రకాశం జిల్లా నలుమూలల నుండి రెండు వేల మందికి పైగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం అధ్యక్షులు మండవ మురళీకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ప్రకాశం జిల్లా కో–ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ అధ్యక్షులు కామేపల్లి సీతారామయ్య విచ్చేశారు. కార్యక్రమంలో భాగంగా 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. అలానే టిఎన్యుఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మన్నం శ్రీనివాస్ రూపొందించిన ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం వెబ్ సైట్‌ను ఆంధ్ర ప్రదేశ్ కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పుచ్చనూతల గోపీచంద్ ఆవిష్కరించారు. విద్యార్థులు చదువుల నిమిత్తం స్కాలర్షిప్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కామేపల్లి సీతారామయ్య మాట్లాడుతూ కమ్మవారి సేవా సంఘం స్థాపించిన అనతి కాలంలోనే రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందిందని భవిష్యత్తులో కూడా విస్తృతంగా సేవా కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని చెప్పారు. సంఘం అధ్యక్షుడు మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డుకాకూడదు అనే ఉద్దేశంతో పని చేస్తున్నామని చెప్పారు. ఈకార్యక్రమం లో గ్రేటర్ విజ యవాడ కమ్మ సంఘం ఉపాధ్యక్షులు గుమ్మడి రామకృష్ణ, ప్రముఖ రచయిత మన్నె శ్రీనివాస రావు, ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం గౌరవఅధ్యక్షుడు చిడిపోతు వెంక టేశ్వర్లు, ఆలా హనుమంతరావు, పాటిబండ్ల వెంకటే శ్వర్లు, మందాడి రాఘవరావు, కాట్రగడ్డ రఘుపతిరావు, రావుల పద్మజ, మోపర్తి లక్ష్మనారాయణ, బొడ్డపాటి వెంకట్, కోటపాటి కాశీరావు, వడ్డంపూడి సుజాతరావు, సంఘ కార్యవర్గసభ్యులు కమ్మసోదర సోదరీమణులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## జాతీయ స్థాయి ఎద్దుల పోటీల పోస్టర్ ఆవిష్కరణ

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: సంక్రాంతి వేళ యర్రగొండపాలెం నియోజకవర్గంలో పండుగ సందడి మొదలైంది. ఈ నెల 11, 12, 13, 14 తేదీల్లో జరగనున్న జాతీయ స్థాయి ఎడ్ల పందేల సందర్భంగా ప్రచార పత్రికను ఆదివారం నియోజకవర్గ కేంద్రంలో ఆవిష్కరించారు. ఎమ్మెల్యే, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి స్థానిక వైసీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు భారీగా హాజరయ్యారు. సంక్రాంతి వేళ ప్రజల వినోదం కోసం నియోజకవర్గ స్థాయిలో ఇలాంటి జాతీయ స్థాయి కార్యక్రమాలు నిర్వహించడం గర్వకారణమని ఎమ్మెల్యే చంద్రశేఖర్ ఈ సందర్భంగా తెలిపారు. మొట్ట మొదటి సారి యర్ర గొండపాలెంలో పెట్టే ఈ పోటీలు విస్తృతంగా, ఆధునిక ఏర్పాట్లతో, భారీ సంఖ్యలో ఎద్దులు పాల్గొనేలా అన్ని చర్యలు తీసుకున్నామని ఆయన చెప్పారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పండుగను ఆనందంగా జరుపుకోవాలని కోరారు.



## ఎమ్మార్పీఎస్ నూతన సంవత్సరం డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

ఎర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం డైరీ క్యాలెండర్‌ను టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు ఆదివారం ప్రత్యేక కార్యక్రమంలో ఆవిష్కరించారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు, సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ సంస్థ సామాజిక సేవలో తీసుకుంటున్న కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు. కొత్త సంవత్సరంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామీణ ప్రాంత అభివృద్ధి కోసం టిడిపి కట్టుబడి ఉందని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు డైరీ, క్యాలెండర్ విడుదలపై సంతోషం వ్యక్తం చేస్తూ, సమాజ అభివృద్ధికి తాము మరింత చురుకుగా పనిచేస్తామని తెలిపారు.

## హెల్పింగ్ హ్యాండ్ చేయూత అభినందనీయం

మార్టూరు, మేజర్‌న్యూస్: హెల్పింగ్ హాండ్స్ మార్టూరు వారి ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన ఒక పేద కుటుంబానికి, క్యాన్సర్ వ్యాధితో కుమిలిపోతున్న ఒక పేద మహిళకు రూ.20 వేలు రూ ఆర్థిక సహాయం అందించారు. అదేవిధంగా మార్టూరు మండలం జొన్న తాళి గ్రామానికి చెందిన చిట్టిబోయిన అంజయ్య, వెంకాయమ్మ దంపతులు గత కొంతకాలంగా జన్నతాళి గ్రామంలోని ఒక పూరి గుడిసెలో నివసిస్తున్నారు. వారికి రూ.10 వేలు ఆర్థిక సహాయం,25 కిలోల బియ్యం బస్తా మరియు నిత్యవసర సరుకులు అందించారు. హెల్పింగ్ హాండ్స్ మార్టూరు వారి సేవా దృక్పథంతో మార్టూరు మండలం రాజుపాలెం గ్రామంలో అసిస్ట్ కాలనీలో నివసిస్తు కొంత కాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న గుంజి నాగేంద్రమ్మ అను ఒక పేద మహిళకు రూ.7వేలు నిత్యవసర సరుకులు 25కిలోల బియ్యం బస్తా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు పఠాన్ ఖాదర్ వలి, కేబుల్ బాషా, జాష్టి సాంబశివరావు,పుట్టా అయ్యప్పస్వామి, కే.హరిబాబు (రిటైర్ ఎస్సై), సకల ఆంజనేయులు, బొల్లాపల్లి పౌలు, తిరుమల శెట్టి శ్రీను, అమ్మ ఆశ్రమం చందు, పఠాన్ షబీర్ మెకానిక్, శిల్ప కోటీశ్వరరావు, షేక్ హబీబ, చిమ్మిరి బండ అల్లాబక్ష, గ్రామ స్థానికులు వి.అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్య, సమాజానికి ఆకుపాటి వెంకటేష్ సేవాభిమాన సంకల్పం



పామూరు, మేజర్ న్యూస్: ఉపాధ్యాయ వృత్తి గౌరవాన్ని చాటుతూ విద్యార్థుల ప్రతిభకు చేయూ తనిస్తూ ఏపీ కాట్వా ప్రకాశం జిల్లా 11వ వార్షికోత్సవం పొదిలి వేదికగా ఆదివారం జరిగింది. ఈ వేడుకల్లో జిల్లా ఎంపీటీసీల సం ఘం అధ్యక్షులు, పామూరు పట్టణ 2వ ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ పాల్గొని ఉత్తమ ఉపాధ్యా యులుగా ఎంపికైన కాపు కమ్యూనిటీ ఉపాధ్యాయులు అలాగే 35 సంవత్సరాల సేవ అనంతరం పదవీ విర మణ చేసిన గురువులను ఘనంగా సన్మానించడం గర్వించదగ్గ విష యమని ఆకుపాటి వెంక టేష్ సన్మానించారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడంలో ముందుండిన ఆకుపాటి వెంకటేష్ పదో తరగతిలో 570కు పైగా మార్కులు సాధించిన ప్రతిభా వంతులైన విద్యార్థులకు రూ.20 వేలు నగదు ప్రోత్సాహ కాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాట్వా జిల్లా అధ్యక్షులు బీసా బత్తిన శ్రీని వాసరావు, ప్రధాన కార్యదర్శి తూము శ్రీనివాస రావు, కోశాధికారి గంగాధర్, జనసేన నాయకులు శ్రావ ణి వెంకటేశ్వర్లు, గద్దె సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా టిడిపి ప్రతినిధులకు ఘన సన్మానం



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ఒంగోలు పార్లమెంట్ టిడిపి కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి నాగిశెట్టి చెన్నమ్మ మాలకొండయ్య, ఉపాధ్యక్షుడు బొర్రాజు శ్రీనివాసులు శనివారంరాత్రి ఒంగోలులో పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు, ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ టిడిపి ప్రతినిధులుగా ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా ఆదివారం స్థానిక మండల టిడిపి కార్యాలయంలో టిడిపి కూటమి నాయకులు, అభిమానులు యన్.సి.మాల కొండయ్య దంపతులకు, బొర్రాజు శ్రీనివాసులుకు ఘనసన్మానం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎమ్మెల్యే, పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు ఉగ్రనరసింహారెడ్డి నాయకత్వంలో నాయకులను కార్యకర్తలను సమన్వయం చేసుకుని క్షత్రస్థాయిలో టిడిపిని మరింత బలోపేతం చేయడానికి జిల్లా టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి యన్.సి.మాల కొండయ్య, బొర్రాజుశ్రీను కృషిచేయాలన్నారు. ఈసందర్భంగా జిల్లాస్థాయి టిడిపి పదవులు పొందిన యన్.సి.మాలకొండయ్య దంపతులను, బొర్రాజుశ్రీనును నాయకులు అభిమానులు ఘనంగా సత్కరించి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సన్మానగ్రహీతలు యన్.సి.మాలకొండయ్య,బొర్రాజు, నాయకులు బొబ్బూరిరమేష్,బొమ్మనబోయిన వెంగయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు, బోయళ్ల నారాయణరెడ్డి, చెరుకుపల్లె వెంకటరెడ్డి, ఆర్.వి,ఇసుకపల్లి తిరపతయ్య, సారె వెంకటసుబ్బయ్య, పోకలమాల్యాద్రి,బత్తుల వెంకటాద్రి, జమకాల బ్రదర్స్, దొర తిరపతయ్య, పి.తిరపతయ్య, కె.యేసురత్నం, పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## అబాకస్‌లో విక్రమ్ హైస్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ

– ప్రశంసాపత్రం, షీల్డ్‌తో అభినందనలు –


ఒంగోలు, మేజర్‌న్యూస్: అబాకస్‌లో విక్రమ్ హైస్కూల్ విద్యార్థులు సత్తాను చాటారు. అద్భుత ప్రతిభను కనబర్చిన పి. వెంకట లోకేష్ 1వ తరగతి, టి. హేమ శ్రీలక్ష్మి 5వ తరగతి విద్యార్థులకు ప్రశంసాపత్రం, షీల్డ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా అబాకస్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులను స్కూల్ కరస్పాండెంట్ చిరంజీవి, డైరెక్టర్ నరేంద్ర, ఉపాధ్యాయ బృందం అభినందించారు.



## బాల్య వివాహ ముక్తి భారత్‌పై అవగాహన

కనిగిరి, మేజర్‌న్యూస్: బాల్యవివాహ రహిత భారత దేశమే లక్ష్యంగా కనిగిరి పట్టణంలోని ప్రభుత్వ బాలికల సమీకృత వసతి గృహంలో ఆదివారం బాల్య వివాహ ముక్తి భారత్ పైన కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ, సాంఘిక సంక్షమ శాఖ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ అమ్మాయిలు 18 ఏళ్లు, అబ్బా యిలు 21 ఏళ్ళ వయసు వచ్చిన తర్వాత మాత్రమే వివాహం చేసుకోవాలన్నారు. లేకుంటే చట్టపరమైన సమ స్యలతో పాటు ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయని తెలిపారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే చైల్డ్ హెల్ప్‌లైన్ నంబరు 1098కు 15100,112 నెంబర్లకు సమాచారమివ్వాలని, ఇది సామాజిక బాధ్య తగా ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది పాశం పిచ్చయ్య, పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, హాస్టల్ వార్డెన్ జయంతి, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## గంగమ్మకు ప్రత్యేక పూజలు



తాళ్లూరు మేజర్‌న్యూస్: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన గుంటి గంగాభవాని అమ్మవారి దేవస్థానానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేకపూజలు చేశారు. ఆలయ పూజారి మెట్టిల బాల రాజుయాదవ్ అమ్మవారిని పట్టుకు వస్త్రాలు నిమ్మకాయల దండలు పలు రకాల పూల దండలతో ప్రత్యేక అలంక రణ చేశారు. ఆలయ అర్చకులు. ప్రకాష్‌రావు పంతులు. కామేశ్వరశర్మ గోత్రనామాలు అర్చనలు చేశారు. వచ్చిన భక్తులతో గంగమ్మ దేవస్థానం వద్ద సందడి వాతావరం నెలకొని కోలాహలంగా మారింది భక్తులకు ఎటువంటి ఇబ్బందులతలెత్తకుండా ఆలయఈవో నారాయణరెడ్డి రికార్డ్ అసిస్టెంట్ ప్రసాదు అన్ని ఏర్పాట్లు చేశారు.

## తిరుమల శ్రీవారి సేవలో తెలుగు యువత అధ్యక్షుడు



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న వైకుంఠ ఏకాదశి ఉత్తరద్వార దర్శనం ఉత్సవాల సందర్భంగా శ్రీవారి సేవలో మండలంలోని చెర్లోపల్లె పంచాయతీ సర్పంచ్,మండల తెలుగుయువత అధ్యక్షుడు కామనబోయిన రమణమ్మ వెంకటస్వామి బృందం పాల్గొన్నారు. ఈసందర్భంగా వారం రోజులపాటు నిర్వహించనున్న ఉత్సవాల సందర్భంగా శ్రీవారి సేవలలో పాల్గొని స్వామివారికి భక్తులకు సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో కామనబోయిన వెంకటస్వామి, పెద్దయ్య, శ్రీనివాసులు, వెంకటరత్తమ్మ, నారాయణమ్మ, సుజాత, రమణయ్య, ఏ.శ్రీనివాసులు, తిరుపాలయ్య తదితరులు ఉన్నారు.

సూర్య
www.suryaa.com





## శ్రీలక్ష్మి అమ్మవారికి విశేషాలంకరణ

దర్శి, మేజర్‌న్యూస్: శ్రీలక్ష్మి అమ్మవారికి భక్తులు విశేషా అంకరణ చేశారు. శ్రీ నిదానంపాటి శ్రీ లక్ష్మ అమ్మవారికి భక్తులు వివిధ రకాల పూలతో అలంకరింపజేశారు. దేవాలయం దేవాలయ ప్రాంగణాన్ని పూలమాలతో అలంకరించారు. దర్శికి చెందిన అమ్మవారి భక్తుడు కట్టే కోట హరీష్ ప్రతి ఆదివారం అమ్మవారికి వివిధ రకాల పూలతో శోభాయమానంగా అలంకరింప చేస్తుంటాడు. శ్రీ నిదానంపాటి శ్రీ లక్ష్మ అమ్మవారి దేవాలయ అభివృద్ధికి ఆర్థికంగా సహాయం చేస్తూ ఉంటాడు. హరీష్‌ను దేవాలయ సిబ్బందితోపాటు భక్తులు అభినందించారు.



## ఘనంగా ధనుర్మాస ఉత్సవాలు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: ధనుర్మాసం జీవితంలో శాంతి సంపద శ్రేయస్సును కలిగిస్తుందని శ్రీ జనార్ధన స్వామి దేవాలయ అర్చకస్వామి బృందావనం శ్రీనివాసాచార్యులు అన్నారు కర్లపాలెం అగ్రహారంలోని శ్రీ బూనీల సమేత శ్రీ జనార్ధనస్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.ఆండాళ్ తయార్ గోష్ఠి వారిచే తిరుప్పావై,భజనలు ,విష్ణు సహస్రనామ పారాయణం చేశారు.ఈ సందర్భంగా శ్రీనివాసాచార్యులు మాట్లాడుతూ ధనుర్మాసం విష్ణువుకు ప్రీతికరమైనదన్నారు.ఈ మాసంలో దేవతలు కూడా బ్రహ్మ ముహూర్తంలో మేల్కొని పూజలు చేస్తారని నమ్ముతారన్నారు. దానధర్మాలు,అన్నదానం,వస్త్రదానం వంటివి చేయడం వల్ల గొప్ప పుణ్యం లభిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో వేదాంతం శ్రీనివాసాచార్యులు,బొమ్మిశెట్టి మదన్ ,పెనుమెత్స వెంకట రామరాజు, సామంతపూడి వెంకటరామరాజు తదితరులు పాల్గొన్నారు.







## ఎన్టీఆర్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ముత్తుముల

కంభం, మేజర్‌న్యూస్: జనవరి18 వ తేదీన తెలుగువారి ఆరాధ్యదైవం, మాజీ ముఖ్యమంత్రి వర్యులు స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా కంభం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో cమార్కాపురం డివిజన్ క్రికెట్ అసోసియేషన్c వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్టీఆర్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ను ఆదివారం ఉదయం గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై లాంఛనంగా ప్రారంభించారు. మైదానంలో క్రీడాకారులను కలిసి వారితో ముచ్చటించి శుభాకాంక్షలు తెలుపుతూ, క్రీడా స్ఫూర్తితో రాణించాలని ఆకాంక్షించారు.ఎన్టీఆర్ వంటి మహానీయుని వర్ధంతి సందర్భంగా యువతను



ప్రోత్సహించేలా క్రికెట్ టోర్నమెంట్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి క్రీడా పోటీలు ఎంతో దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. ఇంతటి చక్కని కార్యక్రమాన్ని చేపట్టిన మార్కాపురం డివిజన్ క్రికెట్ అసోసియేషన్ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తోట శ్రీనివాసరావు మార్కెట్ యార్డ్ చైర్మన్ పూనూరు భూపాల్ రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు కొత్తపల్లె శ్రీను, సొసైటీ బ్యాంకు చైర్మన్ కేతం శ్రీను, పార్లమెంట్ ఉపాధ్యక్షులు బిజ్జాల కిషోర్, రాష్ట్ర ఎడ్యుకేషన్ ఛ సోషల్ వెల్ఫేర్ డైరెక్టర్ గోనా చెన్నకేశవులు, పట్టణ అధ్యక్షులు ఓబుళరెడ్డి మాధవ్ సీఐ మల్లిఖార్జున, ఎస్సై కృష్ణారెడ్డి, స్థానిక మండల స్థాయి నాయకులు, ప్రజా ప్రతినిధులు, నిర్వాహకులు క్రీడా సంఘం ప్రతినిధులు, క్రీడాభిమానులు మరియు యువత పాల్గొన్నారు.

## ఎరువుల గోడౌన్‌ను ప్రారంభించిన ప్రజాప్రతినిధులు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రైతు శ్రేయస్సుకు కట్టుబడి ఉన్నదని రాష్ట్ర మాజీ మంత్రి,వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు.ఆదివారం మండల కేంద్రమైన భట్టిప్రోలు వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో జి డి సి ఎం ఎస్ ఆధ్వర్యంలో ఎరువుల గోదామును ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు,జి డి సి ఎం ఎస్ చైర్మన్ వడ్లాణం హరిబాబు లు ప్రారంభించారు.అనంతరం జరిగిన సభకు జీడీసీఎంఎస్ బిజినెస్ మేనేజర్ హరి గోపాల్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ఆనందబాబు మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన ఎరువులు సమయానికి అందుబాటులో ఉండడం ద్వారా వ్యవసాయ ఉత్పాదకత పెరుగుతుందన్నారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఇలాంటి మౌలిక సదుపాయాల అభివృద్ధి కి కూటమి ప్రభుత్వ ప్రాధాన్యమని పేర్కొన్నారు. ఈ గోదాము ద్వారా భట్టిప్రోలు మండలంలోని రైతులకు విస్తృత ప్రయోజనం చేకూరుతుందని ఆనందబాబు అన్నారు.యకరాకు యూరియాను 15 బస్తాల వరకు వినియోగించడం సరికాదని తక్కువ మోతాదులో



యూరియాను వాడి, భూమిని సారవంతంగా ఉంచుకోవాలని ఆయన తెలిపారు. వడ్లాణం హరిబాబు మాట్లాడుతూ రైతులకు అవసరమైన ఎరువులు సమయానికి అందుబాటులో ఉంటాయన్నారు.అదేవిధంగా అవసరానికి మించి యూరియా వినియోగించడం వల్ల భూమి సారవంతం తగ్గిపోతుందన్నారు. సమతుల్యంగా ఎరువుల వినియోగం చేయాలని రైతులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వేమూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ గొట్టిపాటి జయ వెంకట పూర్ణ



కుమారి,వైస్ చైర్మన్ అమ్మిశెట్టి రమేష్,భట్టిప్రోలు సూరేపల్లి పిఏసిఎస్ చైర్ పర్సన్ లు పరుచూరి రమేష్, గోవర్ధనగిరి సుధాకర్,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా,రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ మోటూరు పుణ్య శ్రీనివాసరావు, నాయకులు శేషబాబు కరుణ శ్రీనివాసరావు,దినకర్ బాబు, వేములపల్లి జగన్నాథరావు,భట్టిప్రోలు మండల కూటమి నాయకులు,పార్టీ కార్యకర్తలు సంబంధిత రైతులు స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం





పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మార్కాపురం జిల్లా,పెద్ద దోర్నాల మండలం, దోర్నాల్లోని గణపతి చెక్పోస్ట్ వద్ద గల శ్రీగిరిశ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానము నందు ఏర్పాటు చేసిన శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణమహో త్సవం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా ఆదివారం జరిగింది. వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంతో పాటు హిందూ సమ్మేళనం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగాశ్రీశైలంలోని శ్రీ శివాజీ స్ఫూర్తి కేంద్రం జాయింట్ సెక్రెటరీ మునీశ్వర్, ముఖ్య అతిథిగా శ్రీ రుద్ర శివానంద సరస్వతి,వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి విచ్చేసినటువంటి భక్తులకు ధర్మ సందేశాన్ని ఉపన్యాసించారు.ఈ కళ్యాణ మహోత్సవానికి విచ్చేసినటు వంటి భక్తులు కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా జరిగినందుకు ఎంతో భక్తిశ్రద్ధలతో స్వామివారి కళ్యాణము తిలకించారు.శ్రీ వెంకటేశ్వర స్వామి పద్మావతి అమ్మవారిని పల్లకి సేవ ఊరేగింపులోభక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఊరేపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వినుకొండ భవనాసి మల్లికా ప్రసాద్ భక్త బృందముచే వెంకటేశ్వర స్వామి గానా మృతి సంగీతం, వెంకటేశ్వర స్వామి భక్తి పాటలతో భక్తులందరినీ మైమరిపించారు.భక్తి పాటలతోభక్తులందరూ భక్తిశ్రద్ధలతోవిన్నారు. ఎంతో భక్తిశ్రద్ధలతో వెంకటేశ్వర స్వామి కళ్యాణశీ తిలకించారు. స్వామికి కాయకపురాన్ని అందజేసీతీర్థ ప్రసాదాలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో తంగిరాల సీతారామిరెడ్డి ధర్మపత్ని పద్మా,తంగిరాల అశోక్ రెడ్డి దంపతులు, తంగిరాల కిషోర్ రెడ్డి దంపతులు, దోర్నాల మేజర్ పంచాయతీ మాజీ సర్పంచి బొగ్గరపు సునీత రమేష్, మొగిలి గుప్తా ధర్మపత్ని మహాలక్ష్మి, గ్రందే. సుదర్శనం ధర్మపత్ని రావికింది సత్యం దంపతులు,గోళ్ల. రామారావు దంపతులు, తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ ఆగమ పండితులచే శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

వేటపాలెం, మేజర్‌న్యూస్: స్థానిక రావూరిపేటలో వెలసిన శ్రీ చెన్నకేశవ స్వామి వారి ధనుర్మాస మహోత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీ లక్ష్మి పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవం భక్తుల నడుమ కన్నుల పండుగగా వైభవంగా నిర్వహించారు.ఈ కళ్యాణోత్సవాన్ని టీటీడీ ఆగమ పండితులు శ్రీమాన్ పీకే వరద భట్టాచార్యుల శిష్యులు పార్థసారథి భట్టాచార్యులు తమ శిష్య బృందంతో శాస్త్రోక్తంగా నిర్వహించినట్లు ఆలయ అధ్యక్షుడు కొత్త శ్రీనివాసరావు (వాసు), కార్యదర్శి అనుమాలశెట్టి వెంకట సురేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కర్తలుగా గుండా శ్రీనివాసరావుఉసత్య ప్రమీల, కొత్త శ్రీనివాసరావుఉరోజా, గట్ట రమేష్ఉరాధిక, దోగుపర్తి వెంకటసుబ్బారావుఉపూర్ణ పావని, చలువాది రాధాకృష్ణ ఉవెంకట శేషారత్న కుమారి, దోగిపత్తి బాలకృష్ణఉపూజిత శార్వాణి, సికాకొల్లి సూర్యప్రకాష్ఉవెంకట నాగకల్పన, ఆత్మకూరు వెంకటసుబ్బారావుఉపద్మలత, వల్లంపట్ల



మురళీకృష్ణమూర్తిఉనాగరత్నం, కొత్త వెంకటనారాయణ ఉరజిని దంపతులువ్యవహరించారు. కళ్యాణోత్సవం అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. సాయంత్రం సహస్ర దీపాలంకరణ సేవతో పాటు ఉయ్యాల సేవలను భక్తిశ్రద్ధలతో నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

## నేడు మండలమంతటా గ్రామసభలు

పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో నేడు ప్రత్యేక గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో నారాయణ గుప్తా తెలిపారు. స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమంలో భాగంగా గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడమే ఈ గ్రామసభల ప్రధాన లక్ష్యమన్నారు. గ్రామాల్లో రోడ్ల వెంట ఉన్న చెత్త కుప్పలు, మురికి కాలువల శుభ్రతపై ప్రజల భాగస్వామ్యంతో చర్యలు తీసుకోవాలని గ్రామ సభల్లో చర్చిస్తామన్నారు. ఉపాధి హామీ పథకంలో పని దినాలను 100 నుంచి 125 రోజులకు పెంపు పని తీరు అంశాలు ఆన్‌లైన్‌లో ఇంటి పన్నుల చెల్లింపుపై ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. గ్రామసభల నిర్వహణకు గ్రామస్థాయిలో అధికారులను నియమించినట్లు తెలిపారు.





## రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

ముండ్లమూరు మేజర్ న్యూస్: ఉమ్మడి ప్రకాశం జిల్లాలో రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు పివిఎన్ మాధవ దృష్టికి ముండ్లమూరుకు చెందిన ఆదర్శ రైతు నల్లబోతు వేణుగోపాల్ తీసుకెళ్లారు. విజయవాడలో జరిగిన ఏపీ బీజేపీ కిసాన్ మోర్చా నిర్వహించిన సహజ రైతు సదస్సులో రైతు నేస్తం వెంకటేశ్వరరావుతో కలిసి రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎం మాధవ్‌కి రైతు సమస్యల గురించి వేణుగోపాల్ తెలియజేశారు. మాధవన్ రైతు సమస్యలపై కేంద్రందృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీఇచ్చినట్లు వేణుగోపాల్ తెలిపారు.



## ప్రభుత్వ కార్యాలయాలకు కొత్త బోర్డులు

పుల్లలచెరువు, మేజర్ న్యూస్: మార్కాపురం జిల్లా అమల్లోకి వచ్చిన తరువాత పుల్లలచెరువు మండల పరి పాలనలో చురుకుదనం కనిపి స్తోంది. జిల్లా పునర్వ్యవస్థీకరణలో భాగంగా మండలం లోని ప్రభుత్వ కార్యాలయాల్లో ఇప్పటివరకు ఉపయోగిస్తున్న ప్రకాశం జిల్లా పేరును తొలగించి మార్కాపురం జిల్లా పేరును నమోదు చేసే కార్యక్రమం ఆదివారం ప్రారంభమైంది. మొదటగా తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయ బోర్డులు అధికారికంగా మార్చారు. అనంతరం వ్యవసాయ శాఖ, ఆరోగ్య కేంద్రం, విద్యాశాఖ, పశుసంవర్ధక శాఖ, గ్రామ వార్డు సచివాలయాల్లో కూడా కొత్త జిల్లాకు అనుగుణంగా మార్పులు పూర్తయ్యాయి. డిప్యూటీ తహసీల్దార్ పుల్లా రెడ్డి, ఎంపీడీవో మరియదాసు మాట్లాడుతూ కొత్త జిల్లా అమలుతో పరిపాలన మరింత వేగవంతమవుతుంది. అవసరమైన అన్ని గుర్తింపు మార్పులు మరో కొద్ది రోజుల్లో పూర్తవుతాయి అని తెలిపారు. కొత్త జిల్లా ఏర్పాటు నేపథ్యంలో ప్రభుత్వ విభాగాల్లో జరుగుతున్న మార్పులు ప్రజల్లో ఆసక్తిని పెంచుతున్నాయి. పుల్లలచెరువులో పరిపాలనా వ్యవస్థ మార్కాపురం జిల్లా ఏర్పాటుతో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోంది.




# పంటల నమోదు పకడ్బందీగా జరగాలి

**ప్రజా సమస్యల పరిష్కారమే తొలి ప్రాధాన్యం**
**పేదల ఆరోగ్యానికి వరప్రదాయని సీఎంఆర్ఎఫ్**
**ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు**

మార్టూరు, మేజర్‌న్యూస్: పర్చూరు నియోజకవర్గంలో పంటల నమోదు (క్రాప్ బుకింగ్) ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అధికారులను ఆదేశించారు. ఆదివారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో మార్టూరు వ్యవసాయ శాఖ అధికారిణి లావణ్య ఈ క్రాప్ బుకింగ్‌ను వివరి ంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ మొక్కజొన్న, శనగ పంటలు సాగు చేస్తున్న రైతులు ఒక్కరూ మిగలకుండా తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు. రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. పంటల నమోదు పూర్తిగా జరిగితేనే రైతులకు ప్రభుత్వ పథకాల లాభాలు అందుతాయన్నారు. అందుకే క్షేత్రస్థాయిలో రైతులను కలిసి అవగాహన కల్పిస్తూ క్రాప్ బుకింగ్ పూర్తి చేయాలని సూచించారు. రైతు సంక్షమానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుందని తెలిపారు. అన్నదాతల ప్రయోజనమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యం



ఇస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సీఎం సహాయనిధి, ఎల్ఓసీ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. పేదల ఆరోగ్యానికి సీఎం సహాయనిధి వరప్రదానిగా మారిందని, అత్యవసర చికిత్సకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నదని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సిఫారసు మేరకు ఇంకొల్లు గ్రామానికి చెందిన ఈశ్వరమ్మకు అత్యవసర చికిత్స నిమిత్తం ఎల్ఓసీ ద్వారా మంజూరైన రూ.1,47,143 చెక్కును అందజేశారు. అలాగే ఇసుకదర్శి గ్రామానికి చెందిన వల్లెపు పార్వతికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.1లక్ష చెక్కును ఎమ్మెల్యే అంద జేశారు. లబ్ధిదారులతో ఆప్యాయంగా మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఏపీ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను పర్చూరు మండల పార్టీ అధ్యక్షులు శంషుద్దీన్‌కు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చేతుల మీదుగా అందజేశారు. మైనారిటీ సంక్షమానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఫలప్రదంగా అమలవుతా యని ఆయన అన్నారు. మండల పార్టీ అధ్యక్షులు తాటి నాగేశ్వరరావు, నల్లపునేని రంగయ్య చౌదరి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సంక్రాంతి గ్రామసభలను జయప్రదం చేయండి

పంగులూరు, మేజర్‌న్యూస్: మండలంలోని అన్ని గ్రామ పంచాయితీలలో సోమవారం స్వచ్ఛ సంక్రాంతి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారిని కె.స్వరూపరాణి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.స్వరూపరాణి మాట్లాడుతూ స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో రోడ్ల వెంట ఉన్న చెత్త కుప్పలు, మురికి కాలువలు పరిశుభ్రం చేసి గ్రామాలను పరిశుభ్ర మైన వాతావరణంలో ఉంచడమే ఈ గ్రామసభల ముఖ్య ఉద్దేశమన్నారు. ఉపాధి హామీ కార్యక్రమం పని దినాలను 100 రోజుల నుండి 125 రోజులకు పెంచడం ఉపాధి హామీ పనితీరు తదితర విషయాలపై గ్రామ సభలో చర్చించడం జరుగుతుందన్నారు. ఆన్ లైన్ లో ఇంటి పన్నుల చెల్లింపుపై గ్రామ సభల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. గ్రామాల్లో జరిగే గ్రామసభల కోసం గ్రామస్థాయిలో ప్రత్యేక అధికారులను నియమించామన్నారు. ఈ గ్రామ సభలను మండల ప్రజలు వినియోగించుకోవాలన్నారు.

# ఐజాక్‌బాబు దంపతులకు ఘన సత్కారం

**- పొదిలిలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో కార్యక్రమం**
**- సైన్స్ రంగంలో విశేష సేవలకు గుర్తింపుగా అవార్డు**



పొదిలి, మేజర్‌న్యూస్: విశ్వనాథపురంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో శనివారం భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు గుంటూరు ఐజాక్ బాబు వారి ధర్మపత్నిని జన విజ్ఞాన వేదిక నాయకులు, విశ్రాంత ఉద్యోగులు ఘనంగా సత్కరించారు. జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు దాసరి గురుస్వామి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. తొలుత సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని పురస్కరించుకుని, ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశంలో మహిళా విద్య కోసం ఆమె చేసిన కృషిని ఈ సందర్భంగా స్మరించుకున్నారు. మర్రిపూడి మండలం కాకర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న ఐజాక్ బాబు, గత వారంలో రాష్ట్రస్థాయి 'సర్ సి.వి.రామన్ మేడం క్యూరీ అవార్డును అందుకున్నారు. రాష్ట్ర జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు లక్ష్మణరావు చేతుల మీదుగా ఈ గౌరవాన్ని పొందిన ఐజాక్ బాబును స్థానిక మేధావులు, ఉద్యోగులు అభినందించారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఏ.బాదుల్లా మాట్లాడుతూ.ఐజాక్ బాబు వంటి అంకితభావం కలిగిన ఉపాధ్యాయుడికి రాష్ట్రస్థాయి అవార్డు రావడం పొదిలి ప్రాంతానికి గర్వకారణమని కొనియాడారు. అనంతరం దాసరి గురుస్వామి మాట్లాడుతూ ఐజాక్ బాబు అనేక విద్యా వైజ్ఞానిక ప్రదర్శనల్లో పాల్గొని విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందిస్తున్నారని ప్రశంసించారు. సన్మానం అనంతరం ఐజాక్ బాబు మాట్లాడుతూ ఈ అవార్డు రావడం బాధ్యతను మరింత పెంచిందని, విద్యార్థుల్లో విజ్ఞాన శాస్త్రం పట్ల ఆసక్తిని కలిగించేందుకు మరింత కృషి చేస్తానని తెలిపారు. తనను గౌరవించిన విజయ నాయకులకు విశ్రాంత ఉద్యోగులకు ఫౌండేషన్ వారికి ఆయన ప్రత్యేకత కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో జెవివి రాష్ట్ర నాయకులు సుబ్రహ్మణ్యం, శ్రీనివాసరెడ్డి, షేక్ ఖాజా హుస్సేన్, బి దేవ ప్రసాద్ ,విశ్రాంత ఉద్యోగ సంఘం నాయకులు వీరారెడ్డి, మదర్ వలి,హబీబుల్లా ఫౌండేషన్ చైర్మన్ కరీముల్లా బేగ్ తదితరులు పాల్గొన్నారు.

# లైఫ్‌లైన్ ఆసుపత్రి ప్రారంభోత్సవంలో గొట్టిపాటి లక్ష్మీ






దర్శి మేజర్‌న్యూస్: నరసరావుపేటలోని లైఫ్‌లైన్ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో దర్శి నియో జకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పాల్గొన్నారు. నరసరావుపేట పట్టణంలో ఎస్.ఆర్.కె.టి జంక్షన్ సమీపంలో శనివారం లైఫ్ లైన్ హాస్పటల్‌ను డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ,టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామినేని సుదీర్, డాక్టర్ రామినేని హిందూజ కడియాల తదితరులు పాల్గొన్నారు.



## ఇరుముడిలో ఎస్‌టిఆర్

హనుమంతునిపాడు,మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నందన వనం పంచాయతీ గ్రామ కమిటీ అధ్యక్షులు పెంచికల రామకృష్ణ ఇరుముడిలో పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షుడు సాని కొమ్ము తిరుపతిరెడ్డి, ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు చీకటి వెంకటసుబ్బయ్య సుమిత్ర తిరుపతిరెడ్డి మండల టిడిపి నాయకులు పాల్గొని రామకృష్ణకు పూలమాలలు వేశారు.

## రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం అధికార ప్రతినిధిగా చేబ్రోలు రవిచంద్ర చారి



పంగులూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రం పంగులూరు గ్రామానికి చెందిన చేబ్రోలు రవిచంద్రచారిని రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ సంఘం అధికారప్రతినిధిగా నియమిస్తున్నట్లు విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పావులూరి హనుమంత రావు తెలిపారు. గతంలో జిల్లా ప్రచార కార్యదర్శిగా, జిల్లా ఉపాధ్యక్షులుగా, అద్దంకి నియోజకవర్గం బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులుగా పని చేశారు. సంఘం అభివృద్ధి బాటలో నడిపించడానికి మంచి కార్యక్రమాలు చేస్తూ విశ్వబ్రాహ్మణుల అభ్యున్నతి కోసం పాటుపడుతున్న రవిచంద్ర కు రాష్ట్ర నాయకత్వం రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించారు. ఈ సందర్భంగా రవిచంద్ర చారి మాట్లాడుతూ తన సేవల ను గుర్తిస్తూ రాష్ట్ర సంఘం అధికార ప్రతినిధిగా నియమించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. దీంతో జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు శ్రీనివాస చారి, శ్రీనివాసరావు, బాపట్ల జిల్లా యువజన సంఘం అధ్యక్షుడిగా కడలి లక్ష్మణ్,మండల నాయకులు రవిచంద్రచారికి అభినందనలు తెలియజేశారు.

సూర్య
www.suryaa.com


# బిపిఎస్.. ఊహూ?!

**ముందుకు రాని నిర్మాణదారులు, అరకొరగా దరఖాస్తులు**
**నగరంలో సుమారుగా ఆరు వేల వరకు నిర్మాణాలు**
**ఇప్పటి వరకు కేవలం 534 మాత్రమే దరఖాస్తులు**
**మూడు వేల మందికి నోటీసులు, భవనాలకు రెడ్ మార్కులు**
**బిపిఎస్.. ఎల్ఆర్ఎస్‌పైనే అధికారుల ఫోకస్**



సూర్యప్రతినిధి, ఒంగోలు

గత ఐదేళ్ల వైసీపీ కాలంలో ఒంగోలు నగరంలో అక్రమ నిర్మాణాలకు అడ్డూ అదుపు లేకుండా పోయింది. నగరపాలకసంస్థ అధికారులు, కార్పొరేటర్ల అండదండలతో పెద్ద ఎత్తున అక్రమంగా నిర్మాణాలు చేపట్టారు. కళ్లెదుట కాసుల వర్షం కురియడంతో అప్పట్లో అకాశం ఎత్తున అక్రమ నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు కళ్లకు గంతలు కట్టుకున్నారు. వైసీపీ ప్రభుత్వం హయంలోనే నగరంలో సుమారుగా 5 వేలకు పైగా అక్రమ నిర్మాణాలు జరిగాయంటే టౌన్ ప్లానింగ్ అధికారులు ఏమి చేస్తున్నట్లు..! ఎక్కడో ఒకటీ అర భవన నిర్మాణం జరిగిందంటే అది అధికారులకు కనిపించలేదనుకోవచ్చు. కానీ వేల సంఖ్యలో నిర్మాణాలు జరిగితే అధికారులకు తెలియ కుండానే ఇన్ని నిర్మాణాలు జరిగాయా అనే సందేహాలు వ్యక్తమవుతు న్నాయి. కార్పొరేటర్ల అండ, అధికారుల అండదండలతోనే అక్రమ నిర్మాణాలు జరిగాయి. అయితే, ఆ నిర్మాణదారుల మెడకు ఇప్పుడు బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం(బిపిఎస్) ఉచ్చు బిగిసుకుంటోంది.

ఒంగోలు నగరంలో అనధికారికంగా చేపట్టిన నిర్మాణాలను సక్రమం చేసుకోవాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. బిపిఎస్ పథకం ద్వారా అక్రమ భవనాలను క్రమబద్ధీకరించుకునేందుకు అవకాశం కల్పించింది. ఇందు కోసం జీవో 225ను పట్టణాభివృద్ధి శాఖ జారీ చేసింది. 1985 నుంచి ఈ ఏడాది ఆగస్టు 31 మధ్య కాలంలో నిర్మించిన భవనాలను క్రమబద్ధీకరించుకోవాలని సూచించింది. పైగా ఇందులో 1997 సంవత్సరానికి ముందు నిర్మించిన భవనాలకు అపరాధ రుసుంలో 25 శాతం రాయితీ కూడా కల్పించారు. మురికివాడల్లో ఉన్న గృహాలకు 50 శాతం భారీ తగ్గింపు ఇచ్చారు. అప్పట్లో ఏదో అధికారులకు డబ్బులిచ్చాం.. తమకు కావాల్సినంత ఎత్తులో నిర్మాణాలు చేపట్టేశాం అన్నట్లు నిర్మాణదారులు ఉన్నారు. పైగా కొంత మందికి కార్పోరేటర్ల అండదండలు కూడా ఉండడంతో తమకు ఏమి కాదన్నట్లు భరోసాగా ఉన్నట్లు కనిపిస్తోంది. అయితే, ప్రభుత్వం ఇచ్చిన బీపీఎస్ గడువు మార్చి 11తో ముగియనుంది. బీపీఎస్ పథకం ద్వారా దరఖాస్తు చేసుకొని, నగరపాలక సంస్థకు అదనపు రుసుం చెల్లిస్తే అక్రమ భవనాలన్నీ సక్రమం అవుతాయి.

**ఆసక్తి చూపని నిర్మాణదారులు**

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించుకున్న నిర్మాణాలను క్రమబద్ధీకరించుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిన విషయం విధితమే. అయితే, తమ భవనాలను క్రమబద్ధీకరించుకునేందుకు నిర్మాణదారులు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. ప్రభుత్వం ఈ స్కీంను ప్రకటించి నెలరోజులు గడిచినా నగరంలో 534 దరఖాస్తులు మాత్రమే రావడాన్ని బట్టి చూస్తే నిర్మాణదారులకు ఈ పథకం పట్ల ఎంత ఆసక్తి ఉందో అర్థమవుతోంది. ఒంగోలు నగరంలో అధికారుల లెక్కల ప్రకారం సుమారుగా 6 వేల వరకు అక్రమ నిర్మాణాలు ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. ఇన్ని వేల అక్రమ నిర్మాణాలున్నా కేవలం 534 మంది మాత్రమే బీపీఎస్ స్కీంకు దరఖాస్తులు చేసుకోవడం గమనార్హం. నగరంలోని మంగమూరు రోడ్డు, కొప్పోలు రోడ్డు, రాజీవ్ నగర్ ప్రాంతాల్లోనే అక్రమ నిర్మాణాలు పెద్ద ఎత్తున వెలిశాయి. రాజీవ్‌నగర్ ప్రాంతంలో అయితే ఓ కార్పోరేటర్ అండదండలతో అప్పట్లోని టౌన్ ప్లానింగ్ అధికారుల సహకారంతో జీ ప్లస్ త్రీ అనుమతులు తీసుకొని పెద్ద సంఖ్యలో బహుళ అంతస్తులు నిర్మించేశారు.

**అధికారుల ఆశలు ఫలించేనా..!**

ఒంగోలు నగరంలో అనధికారికంగా నిర్మించిన భవనాల క్రమబద్ధీకరణ ద్వారా నగరపాలక సంస్థకు భారీగా అదాయం వచ్చే అవకాశం ఉందని అధికారులు ఆశిస్తున్నారు. నగరంలో 6 వేల వరకు అక్రమ నిర్మాణాలు ఉన్నట్లు అంచనా వేస్తున్న అధికారులు వాటి ద్వారా నగరపాలక సంస్థకు సుమారుగా రూ.70 కోట్ల మేర ఆదాయం వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు. కానీ, బీపీఎస్ పథకానికి దరఖాస్తులు చేసుకునేందుకు నిర్మాణదారులు ముందుకు రాకపోవడం, ఆసక్తి చూపకపోవడంతో అధికారుల ఆశలు ఫలిస్తాయా..? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. 6 వేలకు గాను ఇప్పటి వరకు కేవలం 534 దరఖాస్తులు మాత్రమే రావడం, అందులో 257 దరఖాస్తులు పరిష్కరించినట్లు అధికారులు చెబుతున్నారు.

**3 వేల మందికి నోటీసులు**

ఒంగోలు నగరంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవన యజమానుల నుంచి క్రమబద్ధీకరించుకునేందుకు సరైన స్పందన రాకపోవడంతో నగరంలో 3 వేల మందికి టౌన్ ప్లానింగ్ అధికారులు నోటీసులు జారీ చేశారు. బిపిఎస్‌లో దరఖాస్తు చేసుకోని కట్టడాలను గుర్తించి, నోటీసులు జారీ చేయడమే కాదు,పెద్ద భవనాలను గుర్తించి వాటి గోడలమీద బిపిఎస్ -2025 అని రెడ్ అక్షరాలతో రాస్తున్నారు. ఇప్పటి వరకు నగరంలో సుమారు 30 పెద్ద అనధికారిక కట్టడాలు గుర్తించారు.

**ఎల్ఆర్ఎస్ ద్వారా మరో 30 కోట్లు**

ఒంగోలు నగరం చుట్టు పక్కల అక్రమంగా వెలసిన లేఅవుట్లను కూడా లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీం (ఎల్ఆర్ఎస్) ద్వారా మరో రూ. 30కోట్ల వరకు ఆదాయం వచ్చే అవకాశం ఉందని అధికారులు ఆశగా ఎదురు చూస్తున్నారు. కానీ, బిల్డర్లు కూడా ఈ పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు ముందుకు రావడం లేదు. పైగా దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 23వతేది వరకు మాత్రమే సమయం ఉంది. ఈలోపు అనధికారిక లే అవుట్లను క్రమబద్ధీకరించుకునేలా అధికారులు చూస్తున్నారు.

# గిద్దలూరులో సంక్రాంతి సంబరాలు


**పల్లె సంప్రదాయాలను, కళలను గౌరవించాలి**
**గెలుపొందిన విజేతలకు బహుమతులు అందచేసిన ఎమ్మెల్యే ముత్తుముల**



గిద్దలూరు మేజర్‌న్యూస్: పట్టణంలోని టెన్నిస్ కోర్టు ప్రాంగణం రంగురంగుల ముగ్గులతో కళకళలాడింది. ఏబీఎన్ - ఆంధ్రజ్యోతి మరియు గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలు అత్యంత ఉత్సాహభరితంగా జరిగాయ ఈ పోటీల్లో గిద్దలూరు పట్టణంలోని వివిధ వార్డుల నుండి మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తెలుగువారి సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా గీసిన రంగురంగుల ముగ్గులు, గొబ్బెమ్మలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. మహిళలు తమ సృజనాత్మకతను చాటుతూ వేసిన ముగ్గులను న్యాయ నిర్ణేతలు నిశితంగా పరిశీలించి విజేతలను ఖరారు చేశారు. ఈ ముగ్గుల పోటిల్లో మొదటి విజేతగా కృష్ణంశెట్టి పల్లె గ్రామానికి చెందిన మొర్రిబోయిన పద్మ, రెండవ విజేతగా గిద్దలూరు పట్టణానికి డి.శారద, మూడవ విజేతగా గిద్దలూరు పట్టణానికి చెందిన దుద్యాల వందనలు గెలుపొందారు. గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతి: రిఫ్రిజిరేటర్ (ఫ్రిజ్)ద్వితీయ బహుమతి: వాషింగ్ మెషీన్ తృతీయ బహుమతి: గ్రైండర్, బహుమతులను గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి గారు అందజేశారు. వీరితో పాటు పోటీల్లో పాల్గొన్న 25 మంది మహిళలకు కన్సోలేషన్ బహుమతులు మరియు పోటిల్లో పాల్గొన్న మహిళలకు ప్రత్యేక బహుమతులను ఎమ్మెల్యే అందజేశారు. గెలుపొందిన విజేతలు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు అందుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి మాట్లాడుతూ అంతరించిపోతున్న మనపల్లె సంప్రదాయాలను, కళలను గౌరవించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పండుగ పూట మహిళలంతా ఒకే చోట చేరి ఇలాంటి పోటీల్లో పాల్గొనడం సంతోషకరమని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఆంధ్రజ్యోతి యాజమాన్యాన్ని మహిళలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏబీఎన్ - ఆంధ్రజ్యోతి ఒంగోలు బ్రాంచ్ మేనేజర్ ఐవీ సుబ్బారావు, గిద్దలూరు మున్సిపల్ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య, కమిషనర్ ఈవీ రమణబాబు, గిద్దలూరు మాజీ సర్పంచ్ దప్పిలి భాస్కర్ రెడ్డి, దప్పిలి కాశిరెడ్డి, పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశా వలి, స్థానిక కౌన్సిలర్ గడ్డం భాస్కర్‌రెడ్డి, పార్లమెంట్‌నాయకులు గుర్రం దానియేలు, అంబవరం శ్రీనివాసరెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి బొజ్జా రంగనాథ్, షేక్ పెద్ద మస్తాన్, గోపారపు గోపాల్ రెడ్డి, బిల్లా రమేష్, లోక్కు రమేష్, ఉలాపు బాల చెన్నయ్య, బోయిలపల్లె కిషోర్, బద్రి బాషా, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, పట్టణ ప్రముఖులు సిబ్బంది, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# 18న ఖమ్మంలో సిపిఐ వందేళ్ల ముగింపు ఉత్సవాలు

**రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు**
**జంగాల అజయ్ పిలుపు**




ఒంగోలు, మేజర్‌న్యూస్:ఈనెల 18వ తేదీన తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మంలో జరిగే 100 సంవత్సరాల పండుగ ముగింపు ఉత్సవాల సందర్భంగా జరిగే భారీ ప్రజా ప్రదర్శన, బహిరంగ సభలను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ పిలుపునిచ్చారు. ఒంగోలులోని మల్లయ్యలింగం భవనంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యవర్గ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి అధ్యక్షత వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జంగాల అజయ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వతంత్ర ఉద్యమంలో సిపిఐ కీలక పాత్ర పోషించడమే కాకుండా, స్వతంత్రానంతరం బడుగు బలహీన వర్గాల కోసం, కార్మిక చట్టాల కోసం, కూలి రేట్లు పెంపు కోసం, నిరుపేదలకు భూమిని పంచడం కోసం, దొరల పాలను మట్టు పెట్టడం కోసం, రైతాంగ సమస్యల కోసం, దున్నేవాడికే భూమి దక్కటం కోసం, మహిళ రక్షణ చట్టాల కోసం అనేక పోరాటాలు సాగించి విజయాలు సాధించిన ఘనత సిపిఐకే దక్కుతుందని పేర్కొన్నారు. అధికారంలో లేనప్పటికీ, ప్రజాక్షేత్రంలో నిత్యం ప్రజల వెంట ఉంటూ వారి సమస్యల పరిష్కారం కై అనేక పోరాటాలు చేసిందని, అందుకే ప్రజలు సిపిఐ ని ఆదరిస్తున్నారని, వందేళ్ళ మైలురాయిని కూడా దాటుతుందని పేర్కొన్నారు. ఈనెల 18న తెలంగాణ ఖమ్మం పట్టణంలో జరిగే సిపిఐ భారీ ప్రజా ప్రదర్శన, బహిరంగ సభలకు జిల్లాలోని ప్రతి గ్రామం నుండి తరలి వచ్చేలా కార్యకర్తలు చొరవ చూపాలన్నారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, సహాయ కార్యదర్శి ఆర్ వెంకట్రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ రామకృష్ణ, నల్లూరి మురళి, అందే నాసరయ్య,వి. హనుమారెడ్డి, డి. శ్రీనివాస్,యం. రమేష్,కొత్తకోట వెంకటేశ్వర్లు, శ్రీరామ్ శ్రీనివాసులు, యం.విజయ, ఆర్.లక్ష్మ, యస్.కె. ఖాసీం కరుణానిధి తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సంక్షేమం, అభివృద్ధికి కూటమి కృషి



**మొదటి పేజీ తరువాయి** ఇప్పటికే కలెక్టర్‌ను కోరినట్లు చెప్పారు. శాప్ ద్వారా అన్ని క్రీడా కార్యక్రమాలు, నైపుణ్య అభివృద్ధి పథకాలను దివ్యాంగులకు కూడా అందుబాటులోకి తేవడం, టిట్కో వంటి బహుళ అంతస్తులు కలిగిన ప్రభుత్వ హౌసింగ్ పథకాలలో దివ్యాంగులకు గ్రౌండ్ ఫ్లోర్లో ప్లాట్ల కేటాయింపు, బాపట్లలో ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ పాఠశాల, జూనియర్ కాలేజీతో పాటు వినికిడి లోపం ఉన్న విద్యార్థుల కోసం ప్రత్యేక డిగ్రీ కాలేజీ ఏర్పాటు, ఏపీ రెసిడెన్షియల్ కాలేజీల్లో చదువుకుంటున్న దివ్యాంగ విద్యార్థులకు అక్కడే భద్రత పెన్షన్ల పంపిణీ చేసేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుని అమలు చేస్తున్నట్లు మంత్రి వివరించారు. విద్య, ఉద్యోగం, ఇతర అవసరాల కోసం ఉపయోగపడే యు.డి.ఐ.డి. కార్డులను దివ్యాంగులందరూ తీసుకోవాలని కోరారు. విజువల్లి ఛాలెంజెడ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జి.రవీంద్రబాబు, నేషనల్ ఫెడరేషన్ ఫర్ ది బ్లైండ్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.రామసుబ్బయ్య, విజువల్లి ఛాలెంజ్డు అన్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎల్.రతన్‌రాజు, అర్జున్ అవార్డు గ్రహీత అజయ్ కుమార్ రెడ్డి, దివ్యాంగ ఉద్యోగుల ప్రకాశం జిల్లా అసోసియేషన్ ప్రతినిధులు, బాపట్ల జిల్లా అసోసియేషన్ ప్రతినిధులు, గుడ్ న్యూస్



బ్లైండ్ స్కూల్ విద్యార్థులు, సూర్య చారిటబుల్ ట్రస్ట్, ఇతర స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ప్రసంగించారు. దివ్యాంగుల సంక్షమ శాఖ ఆధ్వర్యంలో 8 మంది విద్యార్థులకు మంత్రి చేతులమీదుగా ల్యాప్‌టాప్‌లు పంపిణీ చేశారు. లూయిస్ బ్రెయిలీ క్యాలెండర్‌ను, దివ్యాంగ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండరును ఆవిష్కరించారు. కార్యక్రమంలో చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

# నీతులు మానుకోండి

**మొదటి పేజీ తరువాయి** దుయ్యబట్టారు. నాడు ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మీరు చేసిందేమిటని ప్రశ్నించారు. తమకు కనీస గౌరవం ఇచ్చారా అని ప్రశ్నించారు. కూటమి పాలనలో ప్రతిపక్ష ప్రజాప్రతినిధులకు గౌరవం ఇస్తూ శిలాఫలకాలపై పేర్లు వేస్తున్నామని, వెళ్లి చూసుకోవచ్చని చెప్పారు. నాడు పూర్తికాని వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేశామని జాతికి అంకితం అంటూ ప్రజలను మోసం చేయడం జగన్‌కే సాధ్యపడిందన్నారు. నాడు వైసిపి నేతలు అక్కడ కూర్చోని చప్పట్లు కొట్టిన వైసిపి నేతలు ఇప్పుడు ఎందుకు వెలిగొండ ప్రాజెక్టు పనులపై అసత్య విమర్శలు హాస్యాస్పదంగా ఉందన్నారు. పద్ధతి ప్రకారం రాష్ట్రంలో సుపరిపాలన సాగుతోందని, ఎవ్వరు ఎన్ని విమర్శలు చేసినా ప్రజలంతా కూటమి పాలనలో సంతోషంగా ఉన్నారని మంత్రి స్వామి తెలియజేశారు.

సూర్య www.suryaa.com
సోమవారం 5 జనవరి 2026 7

# విద్యార్థి హక్కులపై అవగాహన ఉండాలి: జిల్లా జడ్జి కె.శ్యాంబాబు




బాపట్ల, మేజర్‌న్యూస్: వెదుళ్ళపల్లి బధిరుల ఆశ్రమ పాఠశాలలో న్యాయ అవగాహన సదస్సు ఆదివారం నిర్వహించి విద్యార్థులకు న్యాయ సూత్రాలను వివరించిన న్యాయవాదులు వెదుళ్ళపల్లిలోని ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాల, కళాశాల నందు న్యాయ అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించబడింది. ఈ సదస్సులో ప్రధాన న్యాయమూర్తి ఆరవ అదనపు జిల్లా జడ్జ్ కె శ్యాంబాబు ఆదేశాల మేరకు న్యాయవాదులు ఈ సదస్సులో మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్నతనం నుంచే చట్టాలపై, తమకు రాజ్యాంగం కల్పించిన హక్కులపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ముఖ్యంగా దివ్యాంగులైన విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న ప్రత్యేక చట్టాలు, రక్షణల గురించి వివరించారు. ఏవైనా సమస్యలు ఎదురైనప్పుడు న్యాయ సేవా అధికార సంస్థను సంప్రదించి ఉచిత న్యాయ సహాయం పొంద వచ్చని తెలిపారు. న్యాయవాది డి. కృష్ణ కుమార్, పి. మహమ్మద్ ఖాన్ లు విద్యార్థులకు నిత్య జీవితంలో ఉపయోగపడే పలు చట్టపరమైన అంశాలను సరళమైన రీతిలో వివరించారు. పాఠశాలలో ఈ కార్యక్రమంలో విద్యార్థుల సందేహాలను న్యాయ నిపుణులు నివృత్తి చేశారు. తమ హక్కులను కాపాడుకోవడంలో న్యాయ వ్యవస్థ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్లు, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండలంలోని అమూదాలపల్లి పంచాయతీ బాపయ్య నగర్‌లో రూ.10 లక్షల జడ్పీ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ఆదివారం జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ సీసీ రోడ్డు నిర్మాణంతో బాపయ్య నగర్ వాసులకు రాకపోకల సౌకర్యం మెరుగుపడుతుందని తెలిపారు. పనులు నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షుడు పందరబోయిన శ్రీనివాసరావు, టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు మరక నాగరాజు, సర్పంచ్ నర్రా కృష్ణ, ఎంపీటీసీ ముసలారెడ్డి, పందరబోయిన వెంకటేశ్వరరావు (టీచర్), టీడీపీ నాయకులు కుమారస్వామి, బెల్లంకొండ ఆదిశేషు, నర్రా వెంకటేశ్వర్‌రావు, బన్నీ, కన్నెటి శ్రీనివాసరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే ఉగ్రకు మన్నేపల్లి అభినందనలు

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం అధ్యక్షులుగా శనివారం రాత్రి ప్రమాణస్వీకారం చేసిన కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డికి మండల టిడిపి సీనియర్ నాయకులు మన్నేపల్లి శ్రీనివాసులు ప్రత్యేక అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ఉగ్రకు కలియుగదైవం వెంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని అందజేసి ఒంగోలు పార్లమెంట్ పరిధిలో టిడిపి తిరుగులేనిశక్తిగా మరింత అభివృద్ధి చెందాలని రానున్న రోజుల్లో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని కోరుకుంటున్నట్లు తెలిపి పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు ఉగ్రనరసింహారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్రను కలిసినవారిలో మన్నేపల్లిశ్రీనివాసులు,ఎస్సీ నాయుడు, పలువురు నాయకులు,అభిమానులు ఉన్నారు.

## పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అభినందనీయం



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకోవడం అభినందనీయమని పలువురు అన్నారు. ఆదివారం స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 1987–92వ సంవత్సరం చదివిన విద్యార్థుల ఆత్మీయ సమావేశం జరిగినది. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ పాఠశాలలో సుమారు 35సంవత్సరాల క్రితం చదువుకున్న విద్యార్థులు తమ పాతజ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుని అందరూ కలిసి ఒకేచోట సమావేశమై ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకోవడం మనందరి గర్వకారణం అని అంతేకాకుండా వివిధ రంగాల్లో స్థిరపడిన విద్యార్థులను సమన్వయం చేసి ఒకరినొకరు పరిచయం చేసుకుని ఆలింగనం చేసుకోవడం చాలా ఆనందంగా ఉన్నట్లు ప్రతి సంవత్సరం ఇలాంటి ఆత్మీయ సమావేశాలు నిర్వహించుకుంటూ ఉండాలని అన్నారు. పూర్వవిద్యార్థులు తమ కుటుంబాల గురించి అదేవిధంగా వివిధ రంగాల్లో స్థిరపడిన ఉద్యోగ ఉపాధి గురించి వివరించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమకు విద్యను నేర్పించిన ఉపాధ్యాయ గురువులు మాణిక్యశర్మ, జె.గోవిందయ్యలను అదేవిధంగా ప్రస్తుతం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేస్తు విద్యాభివృద్ధికి కృషిచేస్తున్న షేక్ ఖాదరున్ని సాబేగంను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భారీగా పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, అభిమానులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నేషనల్ గేమ్స్ కబడ్డీకి విద్యార్థులు ఎంపిక




చిన్నగంజాం, మేజర్ న్యూస్: 69వ నేషనల్ ఛాంపియన్ షిప్ అండర్ 17 కు చిన్నగంజాం మండలం శాంతి నగర్ కు చెందిన శ్రీనివాస్ రెడ్డి మరియు అండర్ 14 కు మూలగానివారి పాలెంకు చెందిన భోగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి ఎంపికయ్యారు. శ్రీనివాసరెడ్డి స్థానిక సత్యం హైస్కూల్లో పదో తరగతి చదువుతున్నాడు. వేణుగోపాల్ రెడ్డి స్థానిక జిల్లా పరిషత్ చిన్నగంజాం హైస్కూల్లో 8వ తరగతి చదువుతున్నాడు. అండర్ 14 కి ఎంపికైన భోగి రెడ్డి వేణుగోపాల్ రెడ్డి నవంబర్ 22 నుంచి 24 వరకు మచిలీపట్నంలో జరిగిన డిస్ట్రిక్ చాంపియన్‌షిప్ లో ఉమ్మడి ప్రకాశం జిల్లా తరఫున, ప్రతిభ కనపరిచి, నేషనల్ గేమ్స్ కు ఎంపికయ్యాడు. అండర్ 14 ఈనెల 6, 7, 8 తేదీల్లో చత్తీస్గఢ్ రాష్ట్రంలోని దుర్గ్ గ్రామంలోజరిగే పోటీల్లో పాల్గొంటారు. అండర్ 17,ఈనెల 7, 8, 9, 10, 11 తేదీల్లో తెలంగాణ రాష్ట్రంలోని ఎదుళ్ళబయ్యారంలో జరిగే పోటీల్లో పాల్గొంటారు. స్థానిక బాల కోటేశ్వర స్పోర్ట్స్ క్లబ్బులో గత రెండు సంవత్సరాలుగా వీరిద్దరూ శిక్షణ పొందుతున్నారు. ఈ సందర్భంగా బీకే స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు గిరిబాబు మరియు సత్యం హై స్కూల్ కరస్పాండెంట్ హరినాథ్ జిల్లా పరిషత్ హై స్కూల్ చిన్నగంజాం హెడ్మాస్టర్ శ్రీనివాస్ రెడ్డి వీరిని అభినందించారు.




## మర్రి చెట్టు సంఘంలో క్లీన్-గ్రీన్

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని మర్రిచెట్టు సంఘంలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్‌లో భాగంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పరిసరాలను పరిశుభ్రం చేసినట్లు ఎన్ఎ సిఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జి.గోపీచంద్ ప్రకాష్ ఆదివారం తెలిపారు. అనంతరం ఎయిడ్స్ వ్యాధిపై కాలనీవాసులకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. అధ్యాపకులు సుబ్బాచారి, వల్లూరయ్య, సీనియర్ సహాయకులు రాజు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## నెమలిగుండ్ల పాలక మండలి ప్రమాణ స్వీకార ఆహ్వానం



రాచర్ల, మేజర్‌న్యూస్: శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు నూతన పాలక మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమం నేడు ఉదయం 11.30 గంటలకు ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో సిద్ధం నరసింహులు పాలక మండలి చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి రంగనాయక స్వామి భక్తులు, గ్రామ ప్రజలు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు విచ్చేసి, మీ ఆశీస్సులు నూతన పాలక మండలికి అందించి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మనసారా కోరుతున్నాము. తిరుపాల్ యాదవ్ టి.డీ.పీ గ్రామ కమిటీ అధ్యక్షులు,జెట్టి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ బొల్లవరం ఆదినారాయణ, టీడీపీ సీనియర్ నాయకులు సిద్ధం చిన్న నరసింహులు, కమిటీ సభ్యులు ప్రకటనలో తెలిపారు.

## రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్‌గా మోటూరు ప్రమాణ స్వీకారం




భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ కమ్మ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు డైరెక్టర్ల పదవి ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలోకార్పొరేషన్ చైర్మన్‌గా నాదెండ్ల బ్రహ్మం చౌదరి అధికారికంగా ప్రమాణ స్వీకారం చేయగా, భట్టిప్రోలు మండలం, వెల్లటూరు గ్రామానికి చెంది న మోటూరు పుణ్య శ్రీనివాస కుమార్ (చినబాబు)డైరెక్టర్‌గా పదవి బాధ్యతలు చేపట్టి ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, వేమూరు శాసన సభ్యులునక్కా ఆనంద బాబు డైరెక్టర్ గా ప్రమాణం చేసిన పుణ్య శ్రీనివాసరావుకు శాలువాతో సత్కరించి, హృదయ పూర్వక అభినందనలు తెలియజేశారు. అలాగే,కమ్మ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్‌కు నియమితులైన చైర్మన్‌మిగతా డైరెక్టర్లందరికీ కూడా శుభాకాంక్షలు తెలియజేస్తూ,వారి సేవలు కమ్మ సమాజ సంక్షేమం, అభివృద్ధి దిశగా మరింత దోహదపడాలని ఆకాంక్షించారు. భట్టిప్రోలు మండలంలోని వెల్లటూరు గ్రామం నుండి అధిక సంఖ్యలో ర్యాలీగా తరలి వెళ్లారు.

## ప్రజల అర్జీలపై జిల్లా అధికారులతో సమీక్ష : కలెక్టర్

**సూర్యప్రతినిధి, బాపట్ల**



ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమంలో ప్రజలు అందజేసిన సమస్యల అర్జీల పై ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని జిల్లా డాక్టర్ వి.వినోద్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజల నుంచి సమస్యల అర్జీలను స్వీకరించడం జరుగుతుందని, జిల్లా కలెక్టరేట్ తో పాటు ప్రతి రెవెన్యూ డివిజన్‌లో మరియు మండల తహశీల్దార్ల కార్యాలయాలలో నుతహశీల్దార్లు, ఎంపీడీఓ లు ప్రజల నుంచి సమస్యల అర్జీలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునని, Meekosam.ap.gov.in వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలను నమోదు చేసుకోవచ్చన్నారు.



## దామచర్ల పూర్ణచంద్రరావుకు జన్మదిన శుభాకాంక్షలు

కొండపి, మేజర్‌న్యూస్: కొండెపి నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకులు దామచర్ల పూర్ణచంద్ర రావు పుట్టినరోజు సందర్భంగా ఆదివారం కొండెపి గ్రామానికి చెందిన యూత్ ఆధ్వర్యంలో ఒంగోలులోని ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బూదవాటి కిరణ్ నాని తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత పంచాయతీ కార్యదర్శి మృతి



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి సూర్యదేవర పిచ్చయ్య(90) ఆదివారం మృతి చెందారు. పిచ్చయ్య గతంలో జమ్ములపాలెం, గంగడి పాలెం, కంకటపాలెం,పెనుమూడి, ఇంటూరు గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహించి పదవి విరమణ అయ్యారు. సొంత గ్రామమైన కొల్లూరులో నే నివాసము ఏర్పాటు చేసుకున్నారు. పెన్షన్ దారుల సంఘంలో అనేక పదవులు నిర్వహించి పలు సామాజిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని పెన్షన్ దారుల నూతన నిర్మాణానికి కృషి చేశారు. కొల్లూరు గ్రామంలోని మన్నె భాస్కరరావు, పసి, శివాజీ,గద్దె నాగేశ్వరరావు, తదితరులు భౌతిక కాయాన్ని సందర్శించి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు.





# ఎలక్ట్రిక్ ఆటోలతో పారిశుధ్య పనులు వేగవంతం

**గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ్యం మెరుగుపడాలి**
**ఎలక్ట్రిక్ ఆటోలను పంపిణీ చేసిన మంత్రి డాక్టర్ స్వామి**

ఒంగోలు, మేజర్‌న్యూస్: గ్రామ పంచాయతీ పరిధిలో పారిశుధ్య కార్యక్రమాలు సమర్ధవంతంగా అమలు జరిగేందుకు ఈ-ఆటోలు ఎంతో ఉపయోగపడతామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి అన్నారు. కొండేపి, టంగుటూరు, సింగరాయకొండ, మండలాలకు సంబంధించిన ఈ-ఆటోలును ఆదివారం నగరంలోని ప్రకాశం భవనంలోని ప్రజా విజ్ఞప్తుల స్వీకరణ హాల్లో పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పరిధిలో పారిశుధ్య కార్యక్రమాలను మరింత సమర్ధవంతంగా అమలు చేయుటకు ఈ - ఆటోలు ఎంతో ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ఎం.వెంకటేశ్వరావు, ఒంగోలు డివిజనల్ పంచాయతీ అధికారి ఆర్.పద్మ, డీపీఆర్సీ జిల్లా కోఆర్డినేటర్ కె.మల్లికార్జున్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, సర్పంచులు, పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్స్, పారిశుధ్య కార్మికులు, డిపిఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.



ఒంగోలు నగరంలోని 28వ డివిజన్ కోర్టు సెంటర్‌లోని శ్రీ కోదండ రామస్వామి దేవస్థానంలో ఆదివారం ఏర్పాటు చేసిన లక్ష్మనరసింహ సుదర్శన యజ్ఞం సందర్భంగా పూజలో కుటుంబ సమేతంగా ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ పాల్గొన్నారు.

# కార్పొరేషన్‌కు కొత్త భవనం


**వచ్చే నెలలో శంకుస్థాపనకు ఏర్పాట్లు**
**నిర్మాణానికి ఓకే చెప్పిన ఎమ్మెల్యే జనార్ధన్**
**రూ.18 కోట్లతో నాలుగంతస్తుల నిర్మాణం**

ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్‌కు నూతన భవన నిర్మాణం దిశగా అడుగులు పడుతున్నాయి. సుమారు 150 ఏళ్ల చరిత్ర కలిగిన ఒంగోలు మున్సిపాలిటికి నేటికీ అన్ని వసతులతో కూడిన భవనం లేదు. పాత భవనాలలోనే పరిపాలన కొనసాగుతోంది. ఇప్పుడున్న ప్రాంగణంలోనే మున్సిపల్ ఆఫీసుకు కొత్త ఆఫీసు భవనం కట్టాలని సుమారు ఐదేళ్ల కిందట కార్పొరేషన్ కార్యాలయంలోని రికార్డు రూంని తొలగించి ఖాళీ స్థలాన్ని సమకూర్చారు. గత ప్రభుత్వ హాయాంలో నిధులు సమకూర్చని కారణంగా భవన నిర్మాణ ప్రతిపాదనలు మరుగున పడ్డాయి. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత కొత్త బిల్డింగ్ ఏర్పాటు ప్రతిపాదనలు మరలా ముందుకు వచ్చాయి. కార్పొరేషన్‌కు సంబంధించిన అన్నీ రకాల విభాగాలు, అధికారుల కార్యాలయాలు, మేయర్, డిప్యూటి మేయర్ల ఛాంబర్లు, కౌన్సిల్ హాలు, సిబ్బంది గదులు ఒకే బిల్డింగ్‌లో నెలకొల్పాలని ప్రతిపాదించారు. నాలుగు అంతస్తుల్లో బిల్డింగ్ కట్టాలని, ఇందుకు రూ.18కోట్లు నిధులు అవసరమని అంచనాలు తయారు చేశారు. ఈ అంచనాలను మేయర్ గంగాడ సుజాత ఇటీవల స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ దృష్టికి తీసుకు వెళ్లి చర్చించారు. కొద్ది మాసాలలో కార్పొరేటర్ల పదవీ కాలం ముగుస్తున్నందున తమ హాయంలో కార్పొరేషన్ కొత్త భవన నిర్మాణానికి అంకురార్పణ జరిగేలా చూడాలని ఎమ్మెల్యేకు విన్నవించారు. ఇందుకు ఎమ్మెల్యే జనార్ధన్ సుముఖత వ్యక్తం చేసినట్లు మేయర్ సుజాత తెలిపారు. కొత్త భవన నిర్మాణానికి ఎమ్మెల్యే ఓకే చెప్పడంతో వచ్చే నెలలో శంకుస్థాన నిర్వహించేందుకు కార్పొరేటర్లు కసరత్తు చేస్తున్నారు. ఇప్పుడున్న కార్పొరేషన్ కార్యాలయంలో వివిధ విభాలన్నీ విడివిడిగా ఉన్నాయి. ఉద్యోగులకు సరిపడా గదులు లేవు. కొంత మంది ఉద్యోగులు ఎక్కడోచోట వారి కుర్చీలను వేసుకొని విధులు నిర్వహించుకోవాల్సిన



భవన నిర్మాణానికి కార్పొరేషన్ కార్యాలయంలో ప్రతిపాదించిన స్థలం

పరిస్థితి. వారి ఫైల్స్ భద్రపరుచుకునేందుకు అనువైన గదులు లేవు. దీంతో కొత్త కార్యాలయం భవనం నిర్మాణం చేసి పరిపాలన అంతా ఒకే భవనం నుంచి సాగించేందుకు అధికారులు గతంలో ప్రణాళిక రచించారు. కార్యాలయం భవన నిర్మాణానికి తాను కూడా తన ఎంపీ నిధులు సమకూరుస్తానని ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి అనేక సందర్భాలలో చెప్పి ఉన్నారు. ఎంపి నిధులతో పాటు కార్పొరేషన్ జనరల్ ఫండ్ నుంచి కొంత, ప్రభుత్వం నుంచి కొంత గ్రాంటుతో కొత్త భవనం నెలకొల్పేందుకు చర్యలు తీసుకోవాలని పలువురు కార్పొరేటర్లు ఎమ్మెల్యే జనార్ధన్‌ను కోరడంతో పచ్చజెండా ఊపారు. ఎమ్మెల్యే సారధ్యంలో కొత్త ఆఫీసు భవనం నిర్మాణానికి త్వరలోనే అడుగులు పడనున్నాయి.







# అట్టహాసంగా దామచర్ల పూర్ణచంద్రరావు జన్మదిన వేడుకలు

**కుటుంబ సభ్యుల మధ్య కేక్ కటింగ్**
**శుభాకాంక్షలు తెలిపిన మంత్రి స్వామి, ఎమ్మెల్యే దామచర్ల, సత్య, కుటుంబ సభ్యులు, కూటమి నేతలు**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఏపి మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య తండ్రి, టిడిపి సీనియర్ నాయకులు దామచర్ల పూర్ణచంద్రరావు జన్మదిన వేడుకలు ఆదివారం ఒంగోలులో అట్టహాసంగా జరిగాయి. సత్య నివాసంలో కుటుంబ సభ్యుల మధ్య బర్తడే కేక్‌ను పూర్ణచంద్రరావు కట్ చేశారు. ఈ వేడుకల్లో పూర్ణచంద్రరావు సోదరుడు దామచర్ల వెంకటకృష్ణారావు దంపతులు, కుమారుడు దామచర్ల సత్య దంపతులు, కుటుంబ సభ్యులతో పాటు మంత్రి స్వామి, ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ దంపతులు, కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. కేక్ కటింగ్ అనంతరం పూర్ణచంద్రరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆరోగ్యంగా ఆనందంగా జీవించాలని, మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని కోరుకున్నారు. ఈ వేడుకల్లో నాయుడుపాలెం నుండి కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు అత్యధిక సంఖ్యలో విచ్చేసి పూర్ణచంద్రరావుకు జన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు.

# ఎమ్మెల్యే చంద్రశేఖర్‌పై ఎరిక్షన్‌బాబు ఫైర్

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో విద్యుత్ చార్జీల తగ్గింపు చరిత్ర చంద్రబాబు నాయుడుదే అని వై.పాలెం ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ప్రస్తుత ఎమ్మెల్యే చంద్రశేఖర్‌పై మండిపడ్డారు. ఎన్నికల ముందు, తరువాత రెండు దశలలో ప్రజలను మోసం చేసిన వైసీపీ ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. దేశ చరిత్రలోనే విద్యుత్ చార్జీలు తగ్గించిన ఏకైక నాయకుడు చంద్రబాబు అని పేర్కొన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ జరగని విధంగా విద్యుత్ చార్జీలను తగ్గించిన నాయకుడు సీఎం చంద్రబాబు అని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన క్షణం నుంచి ప్రజలపై ఉన్న విద్యుత్ భారాన్ని తగ్గించడం జరిగిందన్నారు. 2019 ఎన్నికల ముందు పెద్దపెద్ద హామీలిచ్చి ప్రజలను ఆకట్టుకున్న వైసీపీ అయిదేళ్లలో తొమ్మిది సార్లు విద్యుత్ చార్జీలు పెంచిందని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రజలపై 32 వేల కోట్ల అదనపు భారం వేసిందన్నారు. రైతుల్ని, చిన్న వాణిజ్యవేత్తలను, పేదలను మోసం చేసిందని ధ్వజమెత్తారు. అదే ప్రభుత్వ కాలంలో విద్యుత్‌ను ఆదాయ వనరుగా మార్చుకున్న నాయకులు జేబులు నింపుకున్నారని ఆరోపించారు. ఎన్నికలకు నాలుగు నెలల ముందు ఇన్‌చార్జిగా నియమితుడివైన నీవు, అప్పటి మంత్రిని పక్కనపెట్టి ప్రభుత్వ కార్యక్రమాల్లో ఎలా హాజరయ్యావని ప్రశ్నించారు. నాలుగో విడత వైయస్సార్ ఆసరా చెక్కుల పంపిణీలో పాల్గొనడానికి నీకు ఎలాంటి అర్హత ఉందని విమర్శించారు. కారు ముందు సైరన్‌తో నియోజకవర్గ పర్యటన చేయడాన్ని తప్పుబట్టారు.

# రేపు చందలూరుకు మంత్రి గొట్టిపాటి

పంగులూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మంగళవారం సాయంత్రం 3:00 గంటలకు చందలూరు గ్రామంలో పర్యటించనున్నట్లు క్యాంపు కార్యాలయ బాధ్యులు తెలిపారు. చందలూరులో మంత్రి గొట్టిపాటి రవికుమార్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల భోజనశాల ప్రారంభోత్సవం, విద్యార్థులకు ఉచి తంగా సైకిళ్ళు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి అధికారులు ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

# ట్రూ అప్ చార్జీల విషయంలో ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం: ఎమ్మెల్యే ఉగ్ర



కనిగిరి, మేజర్‌న్యూస్: ట్రూ అప్ చార్జీల విషయంలో ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం చంద్రబాబు విద్యుత్ అంశంపై ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో తొమ్మిది సార్లు విద్యుత్ చార్జీలు పెంచి రూ.32 వేల కోట్ల భారాన్ని మోపారని అన్నారు. విద్యుత్ చార్జీలు పెంచమని ఇచ్చిన మాటను కూటమి ప్రభుత్వం నిలబెట్టుకున్నదని స్పష్టం చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి విద్యుత్ చార్జీలు పెంచబోమని చెప్పి, ఐదు సంవత్సరాల్లో తొమ్మిది సార్లు పెంచారని విమర్శించారు. దీని వల్ల ప్రజలపై సుమారు రూ.32 వేల కోట్ల భారాన్ని మోపారని తెలిపారు. ట్రూ అప్ చార్జీల విషయంలో ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని, ప్రజలపై ఎలాంటి భారం లేకుండా ట్రూ అప్ చార్జీలను ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. అలాగే ప్రతి యూనిట్‌కు 13 పైసలు తగ్గిస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందన్నారు. గత పాలనలో రాష్ట్రానికి లక్ష 29 వేల కోట్ల రూపాయల అప్పులు మిగిల్చారని విమర్శించారు.

# చౌక దుకాణంలో సిఎస్‌డిటి ఆకస్మిక తనిఖీ



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం బేతపూడి గ్రామంలో కుంచాల రాంబాబు రెడ్డి పర్మినెంట్ డీలర్గా నిర్వహిస్తున్న చౌక ధర దుకాణం నెంబరు. 0757062 నందు ఈరోజు వరకు మొత్తము 12 మంది కార్డుదారులకు మాత్రమే నిత్యావసర సరుకులు పంపిణీ జరిపి, ఆదివారం అస్సలు పంపిణీ చేయనందున, సదరు దుకాణమును ఆకస్మిక తనిఖీ చేసి ఉండవలసిన బియ్యం నిల్వలు 12950 కేజీలకు గాను, 12150 కేజీలు అనగా 800 కేజీలు (8 క్వింటాళ్లు) బియ్యము తక్కువగా ఉండటాన్ని గమనించి, షాపుపై జిల్లా జాయింట్ కలెక్టర్ బాపట్ల కోర్టులో కేసు నమోదు చేశారు, డీలర్ పై తగు క్రమశిక్షణ చర్యలు తీసుకున్నందుకు రెవిన్యూ డివిజనల్ అధికారి నివేదిక అందించారు. ఈ సందర్భముగా డీలర్లు అందరికి మరొకసారి పత్రిక ముఖముగా తెలియజేయునది ఏమనగా డీలర్లు అందరూ ప్రతి నెల ఒకటవ తేదీ నుండి 15వ తేదీ వరకు క్రమం తప్పకుండా సమయానికి అనగా ఉ.8 నుండి మధ్యాహ్నం 12 వరకు, సా.4 గం నుండి రాత్రి 8 గం.ల వరకు కార్డుదారులకు నిత్యావసర సరుకులు సక్రమంగా పంపిణీ చేయవలెను. షాపు నందు ఉండవలసిన నిత్యావసర సరుకుల నిల్వలు లలో ఎట్టి పరిస్థితులలో వ్యత్యాసములు ఉండటానికి వీల్లేదు. నిల్వలలో ఏదైనా వ్యత్యాసములు కనుగొనబడిన పక్షంలో అట్టి డీలర్ పై తగు కేసులు చేస్తామని హెచ్చరించినారు. ఈ తనిఖీలలో సి ఎస్ డి టి, బాపట్ల సివిల్ ఫణి కుమార్, బేతపూడి వి.ఆర్.ఓ. ఎం. వలి బాబు తదితరులు పాల్గొన్నారు.



## పోలీసుల అదుపులో కోడిపందేల నిర్వాహకులు

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలోని రైలుపేట దగ్గరలో బావ రాజు తోట దిబ్బల శివారు నందు కోడిపందాలు నిర్వహిస్తున్నారు. అని సమాచారం అందుకున్న పట్టణ సిఐ రాంబాబు తన సిబ్బందితో కలిసి రైడ్ చేసి కోడిపందాలు నిర్వహిస్తున్న వ్యక్తులను పట్టుకోవడం జరిగింది.. అందులో భాగంగా 5 గురు వ్యక్తులను 3 కోళ్లను, 3000 రూపాయల నగదును పట్టుకోవడం జరిగింది.. కోడి పందాలు నిర్వహిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగింది. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే వారిపై చర్య తీసుకుంటామని బాపట్ల పట్టణ సిఐ రాంబాబు హెచ్చరించారు.



## హెల్మెట్ లేకుంటే ప్రాణాలకే ముప్పు

పామూరు, మేజర్‌న్యూస్: హెల్మెట్ లేకుంటే ప్రాణాలకే ముప్పు హైవే మీద అది మరింత ప్రమాదం అని సిఐ కామినేని శ్రీనివాసరావు అన్నారు. హైవేపై ద్విచక్ర వాహనదారులతో ఆదివారం సాయంత్రం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ కామినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా బైక్ నడపడం అంటే ప్రాణాలతో చెలగాటం ఆడినట్టే అని ఇంటి నుంచి క్షేమంగా బయల్దేరినవాడు మళ్లీ ఇంటికి క్షేమంగా చేరాలంటే హెల్మెట్ తప్పనిసరి అన్నారు. తాగిన మత్తులో లేదా వేగంగా ప్రయాణించే సమయంలో ద్విచక్ర వాహనం నుంచి కింద పడితే హెల్మెట్ లేకుంటే నేరుగా తల రోడ్డుకు తాకుతుంది అదే ప్రాణాంతకంగా మారుతుంది అని హెచ్చరించారు. హైవేపై హెల్మెట్ ధరించకుండా తిరిగే వారిపై రూ. 1050 జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. రహదారి భద్రత కోసం తీసుకున్న కఠిన నిర్ణయం అని సిఐ వివరించారు. ఈ సందర్భంగా రహదారి భద్రత నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తామని ద్విచక్ర వాహన దారులతో సిఐ ప్రమాణం చేయించారు. పోలీస్ సిబ్బంది, వారియర్స్, ద్విచక్ర వాహనదారులు పాల్గొన్నారు.



## వాహనదారులకు పోలీసుల కౌన్సిలింగ్



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సంతనూతలపాడు లోని పోలీస్ స్టేషన్ సమీపంలో ఆదివారం సాయంత్రం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు సంతనూతలపాడు సబ్ ఇన్స్పెక్టర్ వేజెండ్ల అజయ్ బాబు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది మోటారు వాహనదా రులకు హెల్మెట్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులు కొందరు నిర్లక్ష్యానికి కేరాఫ్ గా ఉంటున్నారని హెల్మెట్ ధరించాలని పోలీసులు ఎన్నిసార్లు చెప్పినా చెవికి ఎక్కించుకోవడం లేదు తెలిసి తెలిసి ప్రమాదాలను కొని తెచ్చుకుంటున్నారని సంతనూతలపాడు పోలీసు సిబ్బంది వినూత్నంగా చేతులెత్తి అభ్యర్థిస్తూ వాహనదారులకు అవగాహన కల్పించారు. ఇటీవల జరిగిన కొన్ని ప్రమాదాల్లో హెల్మెట్ లేక కొందరు ప్రాణాలు విడ్చారన్నారు. చిన్న పాటి నిర్లక్ష్యం కుటుంబాలను రోడ్డున పడేస్తుందని జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎప్పుడు ఏం జరుగుతుందో మన చేతుల్లో ఉండదు అయితే జాగ్రత్తగా విధిగా పాటించడం ద్వారా ప్రమాదాల బారిన పడకుండా సురక్షితంగా బయటపడొచ్చు అన్నారు. అధిక శాతం రోడ్డు ప్రమాదంలో తలకు బలమైన గాయాలై మృత్యువాత పడేవారు ఎందరో ఉన్నారని హెల్మెట్ ధరిస్తే ప్రమాదం తప్పుతుందని సబ్ ఇన్స్పెక్టర్ అజయ్ బాబు పేర్కొన్నారు. హెల్మెట్ లేకుండా నడుపు వాహనదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు ఆయన హెచ్చరించారు.

## పేదలకు వరం రూ. 20లకే రాయితీ గోధుమపిండి



బాపట్ల, మేజర్‌న్యూస్: నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతున్న తరుణంలో, సామాన్య ప్రజల ఇబ్బందులను గమనించి కేవలం 20 రూపాయలకే కిలో గోధుమపిండిని అందుబాటులోకి తెచ్చిన రాష్ట్ర ప్రభుత్వంపై బాపట్ల జనసేన నాయకులు, అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం బాపట్ల పట్టణం 19వ వార్డు (కోట్రా వారి వీధి) పరిధిలో రేషన్ షాపులో ఆయన లబ్ధిదారులకు రాయితీ గోధుమపిండిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విన్నకోట సురేష్ మాట్లాడుతూ.. నూతన సంవత్సర, సంక్రాంతి కానుకగా ప్రభుత్వం ఈ గొప్ప పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చొరవతోనే ఇది సాధ్యమైందని కొనియాడారు. మార్కెట్‌లో కిలో గోధుమపిండి 60 నుండి 65 రూపాయల వరకు ఉండగా, ప్రభుత్వం దానిని 20 రూపాయలకే అందించడం వల్ల పేద, మధ్యతరగతి వర్గాలకు భారీగా ఆర్థిక వెసులుబాటు లభిస్తుందని పేర్కొన్నారు. గతంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన కూటమి ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలోనే ఆహార భద్రతను పటిష్టం చేసిందని ఆయన తెలిపారు. పేదల ముఖాల్లో చిరునవ్వు చూడటమే లక్ష్యంగా అఖండ ఫౌండేషన్ కూడా నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## దైవభక్తితో పాటు దేశభక్తి కలిగి ఉండాలి




కర్లపాలెం, మేజర్‌న్యూస్: సమరసత సేవా ఫౌండేషన్ కర్లపాలెం మండల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధనుర్మాసం జనవరి 14వ తేదీ వరకు ఉదయాన్నే తెల్లవారుజామున మేలుకొలుపు నగర సంకీర్తన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. 12వ తేదీ వివేకానంద జయంతి 12వ తేదీ నుండి 26వ తేదీ వరకు భారత మాత పూజలు జరుపుకుంటూ దేశభక్తిని నింపుకుంటూ హిందూ ధర్మ రక్షణకు పాటుబడాలని పిలుపునిచ్చారు. డిసెంబర్ నెలలో ఒకటవ తేదీ నుండి 5వ తేదీ వరకు మండల సమావేశాలు, 10వ తేదీ రెండవ శనివారం సత్సంగం నిర్వహించుకోవాలన్నారు. 15, 30 తేదీలలో ఏకాదశి నగర సంకీర్తన కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేశారు.




## ఉచిత వైద్య కేంద్రానికి డ్రెస్సింగ్ సామగ్రి విరాళం

వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం మండలంలోని పందిళ్లపల్లి గ్రామంలో ఉన్న పమిడాల చెంచయ్యరఘువమ్మ స్మారక ఉచిత వైద్య సేవా కేంద్రం ద్వారా అందుతున్న సేవలకు ఎన్నారై బూసం పరమేశ్వరరావు సహకారం అందించారు. తన తండ్రి బూసం కోటేశ్వరరావు జ్ఞాపకార్థం, తన తల్లి రాజేశ్వరి చేతుల మీదుగా రూ. 10 వేల విలువైన డ్రెస్సింగ్ సామగ్రిని ఆదివారం కేంద్ర కన్వీనర్ పమిడాల సుబ్బారావుకు అందజే శారు. ఈ సందర్భంగా కట్టులు, పత్తి రోల్స్, హైడ్రోజన్ పెరాక్సైడ్ సీసాలు, శుద్ధి ప్యాడ్లు, మలహములు, చిన్న కట్టుల రోల్స్ తదితర వైద్య అవసరాల సామగ్రిని విరాళంగా అందజేసినట్లు సుబ్బారావు తెలిపారు. ఈ విరాళం పేద రోగులకు అందిస్తున్న ఉచిత వైద్య సేవలకు ఎంతో దోహదపడుతుం దని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మౌళి, సోమన్ కృష్ణతో పాటు సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన రోగులు, స్థానికులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.




## విద్యోన్నతి ఫౌండేషన్ ప్రతిభ పరీక్ష 2026

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ పాఠశాలల నుండి విద్యోన్నతి ఫౌండేషన్ ప్రతిభా పరీక్షలో 64 మంది పాల్గొన్నారు. ఉదయం 10 గంటల నుండి 11:30 వరకు పరీక్ష జరిగినది. ఈ విధంగానే ఇంకొల్లు.. మండలంలో 108, పంగులూరు లో 58 మంది మొత్తం మూడు మండలాల నుండి 230 మంది విద్యార్థులు పాల్గొన్నారు . ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా విద్యార్థులకు ఒక్కో విద్యార్థికి 20,000 చొప్పున మొత్తం మూడు లక్షలు ఇస్తూ ఈ సంవత్సరం అదనంగా నలుగురికి ఇవ్వటం జరుగుతుంది. స్పాన్సర్స్ పెరిగేకొంది విద్యార్థులకు స్కాలర్షిప్స్ పెంచడం జరుగుతుందని విద్యున్నతి ఫౌండేషన్ డైరెక్టర్ దూళిపాళ్ల వీరనారాయణ అన్నారు. ఈ ఫలితాలు ఫిబ్రవరిలో తెలియపరచి స్కాలర్షిప్స్ వారు తదుపరి కాలేజీల్లో చేరిన వెంటనే వారికి అందజేయడం జరుగుతుందని వీరనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో అద్దంకి పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు, తాళ్లూరి బాబురావు, పొడపాటి కృష్ణారావు, దామ రామాంజనేయులు, శ్రీధర్, తేజ, మొదలగు వారు పాల్గొన్నారు.



## మండల స్థాయి ప్రతిభా పరీక్షకు 108 మంది విద్యార్థులు

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ఇంకొల్లు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యోన్నతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలస్థాయి ప్రతిభా పరీక్ష నిర్వహించారు. 108 మంది పదో తరగతి విద్యార్థులు ఈ పరీక్షకు హాజరయ్యారు. ప్రశ్నాపత్రాలను జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోగినేని బాలకృష్ణ ఆవిష్కరించారు. చీఫ్ సూపరింటెండెంట్ గా విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కరి కమలేశ్వరరావు వ్యవహరించారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కరి బహ్మం, బ్రహ్మానాయుడు, వడ్డవల్లి ఉదయకుమారి, కొమ్మాలపాటి రాధారాణి లు ఇన్విజిలేటర్ లుగా వ్యవహరించి పరీక్షలు నిర్వహించారు. మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన ఐదుగురు విద్యార్థులకు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం రు. 10000/-లు, రెండవ సంవత్సరం రు. 10000/- లు ఆర్థిక సహాయం అందజేస్తామని ఫౌండేషన్ డైరెక్టర్ లు ధూళిపాళ వీరనారాయణ, బోడెంపూడి జయశంకర్ లు తెలిపారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# ఎస్టీయు నూతన జిల్లా కార్యవర్గం ఎన్నిక



గిద్దలూరు, మేజర్‌న్యూస్‌ఫ ఇటీవల నూతన జిల్లాగా ఆవిర్భవించిన మార్కాపురం జిల్లాకు ఎస్టీయు జిల్లా అధ్యక్షుడుగా టి.కె.ఎస్.ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా ఆర్.దేశానాయక్, ఆర్థిక కార్యదర్శిగా సిహెచ్.గాలెయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని జిల్లా ఇన్చార్జి,ఎన్నికల పరిశీలకుడు పిరమణారెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే.ఎర్రయ్య, బి.వెంగళరెడ్డిలు తెలిపారు. ఆదివారము మార్కాపురంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల యందు నిర్వహించిన మొదటి కార్యవర్గ సమావేశంలో ఈ ప్రకటన జరిగింది. ఉమ్మడి ప్రకాశం జిల్లాశాఖ కౌన్సిల్ నిర్ణయం మేరకు నూతన జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. జిల్లాశాఖ అధ్యక్ష,ప్రధాన,ఆర్థిక కార్యదర్శులతో పాటు జిల్లా గౌరవాధ్యక్షుడుగా రామదాసు జిల్లా గౌరవ సలహాదారులుగా ఎస్ రాఘవరెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా యూసఫ్ షరీఫ్,వెంకటేశ్వరరెడ్డి, ప్రసాదరావు,ఖాదర్ భాష,జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శులుగా రామచంద్రారెడ్డి,దస్తగిరి, మల్లికార్జున,ఖాసింవలి,జయశ్రీ, ఉపాధ్యక్షులుగా తిరుపాలు,శ్యామలాదేవి,మేరీక్యారీలియాన్, నబీ ఖాన్,రామకృష్ణ మోహన్,జిల్లా కార్యదర్శులుగా గురవయ్య,రమేష్ బాబు, శ్రీలత,సోఫియా రాణి, మాలకొండ నాయక్,మేకల మోహన్ రావు,జిల్లా ఆర్థిక కమిటీ సభ్యులుగా వెంకటయ్య, వెంకటేశ్వర్ రెడ్డి,వేణుగోపాల్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. నూతనంగా ఎన్నికైన జిల్లా శాఖ అధ్యక్ష,ప్రధానకార్యదర్శులు ప్రసాద్, దేశానాయక్‌లు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం,ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం శక్తి వంచన లేకుండా పనిచేస్తామన్నారు.రాష్ట్ర సంఘం అప్పజెప్పిన బాధ్యతలను సీనియర్ల సహకారంతో సక్రమంగా నెరవేర్చి జిల్లాలో ఎస్టీయును ముందు వరసలో నిలపడానికి తమ శాయశక్తుల ప్రయత్నిస్తామన్నారు. 12వ పి.ఆర్.సి,మధ్యంతర భృతి, సిపిఎస్ రద్దు,టెట్ నిబంధన, బకాయిల చెల్లింపులపై త్వరలో ఉద్యమ కార్యాచరణ చేపడుతామన్నారు. జిల్లాలోని 21 మండలాల చందలి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సమస్యలపై తమను సంప్రదిస్తే వారి సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ ప్రధాన బాధ్యులు నరసింహారెడ్డి, బీసీహెచ్ వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు ఇబ్రహీం రామదాసు, రాష్ట్ర కౌన్సిలర్లు తిరుపతిరెడ్డి, జ్యోతి, పూర్ణయ్య, శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## చాణక్య మొక్కుబడిలో తాండ్ర

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం గ్రామ దేవత పెద్దింటమ్మ అమ్మవారి ఆలయంలో సీనియర్ మాజీ సైనికుడు రాయపూడి శ్రీనివాసరావు మనవడు చిరంజీవి చాణక్య మొక్కుబడి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ

కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి, ఉపాధ్యక్షులు చలికొండ వెంకట కృష్ణారావు, ట్రెజరర్ పువ్వాడ యల్లమంద, జాయింట్ సెక్రెటరీ పీటా సారథి, రాష్ట్ర కమిటీ గౌరవ సలహాదారులు సుంకర శేషగిరి రావు, బాపట్ల జిల్లా అసోసియేషన్ ట్రెజరర్ షేక్ నిజాముద్దీన్, బాపట్ల జిల్లా అసోసియేషన్ కార్యవర్గ సభ్యురాలు మాధవీలత, సీనియర్ మాజీ సైనికులు డి వెంకటేశ్వర్లు, రుక్మదరరావు, మర్రి వీరస్వామి, బాలా వెంకట కృష్ణా రెడ్డి, లుక్కా మదన్ మోహన్ రావు, రాంప్రసాద్ రెడ్డి, కోటేశ్వరరావు, వుడా నాగరాజు, పిట్టు సింగారెడ్డి, ఆట్ల శివకేశవ రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, బోలగాని శ్రీనివాసరావు, బసివి రెడ్డి, షేక్ బాజీ, సుబ్బారెడ్డి, దోమా శివా రెడ్డి, పోలిరెడ్డి మరియు అసోసియేషన్ మహిళా సభ్యురాలులు పోలేరమ్మ, రమాదేవి మొదలగు వారు పాల్గొన్నారు.



## శబరిమలకు బయలుదేరిన అయ్యప్పలు

వేటపాలెం, మేజర్‌న్యూస్: స్థానిక రావూరిపేటలో వేంచేసి ఉన్న శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో అయ్యప్ప స్వాములు అత్యంత భక్తిశ్రద్ధలతో దీక్షలు చేపట్టి ఆదివారం ఇరుముడులు కట్టుకుని శబరిమల యాత్రకు బయలుదేరారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు శ్రీ వరసిద్ధి వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులతో శబరిమల యాత్రకు పయనమయ్యారు. ఈ కార్యక్రమంలో శ్రీ వరసిద్ధి వినాయక స్వామి సేవా సమితి కన్వీనర్లు వివి నరసింహారావు, ఎర్రవరపు ఆంజనేయులు, ఆవుల పున్నయ్య, అనుమాలశెట్టి రమేష్‌బాబు, పగడం శ్రీకాంత్‌రెడ్డి పాల్గొని అయ్యప్ప స్వాములకు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా నాయునిపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ అంకమ్మ తల్లి దేవస్థానం కళ్యాణ మండపంలో 30 మంది అయ్యప్ప స్వాములు ఇరుముడులు కట్టుకుని శబరిమల యాత్రకు బయలుదేరారు. ఈ విషయాన్ని దేవస్థానం కన్వీనర్ యాద సుబ్బయ్య తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అయ్యప్ప స్వాములకు హారతులు ఇచ్చి ఘనంగా సాగనంపారు.

## రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్‌గా మోటూరు ప్రమాణ స్వీకారం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ కమ్మ సంక్షమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు డైరెక్టర్ల పదవి ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలోకార్పొరేషన్ చైర్మన్‌గా నాదెండ్ల బ్రహ్మం చౌదరి అధికారికంగా ప్రమాణ స్వీకారం చేయగా, భట్టిప్రోలు మండలం, వెల్లటూరు గ్రామానికి చెంది న మోటూరు పుణ్య శ్రీనివాస కుమార్ (చినబాబు)డైరెక్టర్‌గా పదవి బాధ్యతలు చేపట్టి ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, వేమూరు శాసన సభ్యులునక్కా ఆనంద బాబు డైరెక్టర్ గా ప్రమాణం చేసిన పుణ్య శ్రీనివాసరావుకు శాలువాతో సత్కరించి, హృదయ పూర్వక అభినందనలు తెలియజేశారు. అలాగే,కమ్మ సంక్షమ అభివృద్ధి కార్పొరేషన్‌కు నియమితులైన చైర్మన్‌మిగతా డైరెక్టర్లందరికీ కూడా శుభాకాంక్షలు తెలియజేస్తూ,వారి సేవలు కమ్మ సమాజ సంక్షమం, అభివృద్ధి దిశగా మరింత దోహదపడాలని ఆకాంక్షంచారు. భట్టిప్రోలు మండలంలోని వెల్లటూరు గ్రామం నుండి అధిక సంఖ్యలో పుణ్య శ్రీనివాసరావు ప్రమాణస్వీకారం ఉత్సవానికి భారీ ర్యాలీగా తరలి వెల్లారు.

## భారతికి కాపు ఉపాధ్యాయ సంఘం సన్మానం



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు అందుకున్న మండలంలోని ఆనికాళ్ళపల్లె ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జె.భారతిని ఆదివారం పొదిలిలో జరిగిన ఆంధ్రప్రదేశ్ కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా కాత్వా ప్రతినిధులు ఉత్తమ టీచర్ భారతి దంపతులను ఘనంగా సత్కరించి మెమొంటోలు అందజేశారు. ఈ సందర్భంగా కాపుసంఘం నాయకులు మాట్లాడుతూ ఉత్తమ ప్రతిభ కనబరచి అవార్డులు అందుకున్న కాపు ఉపాధ్యాయులను గుర్తించి ప్రోత్సహించడానికి ఆంధ్రప్రదేశ్ కాపు టీచర్స్ వేల్ఫేర్ ఫెడరేషన్ కృషి చేస్తున్నట్లు అందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న కాపు ఉపాధ్యాయులతో సమా వేశం నిర్వహించి అవార్డులు అందజేస్తున్నట్లు ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు అందుకున్న వారికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సన్మాన గ్రహీత జె.భారతి దంపతులు, ప్రముఖ కాపునేత, ఎంపీటీసీల సంఘం జిల్లాఅధ్యక్షుడు ఆకుపాటి వెంకటేష్ పాల్గొన్నారు.



## విద్యార్థునికి ఆర్థిక సాయం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: బాపట్ల అన్నం సతీష్ ప్రభాకర్ కాపు కల్యాణ మండపంలో కర్లపాలెంకు చెందిన ఉప్పె నరసింహారావు బి టెక్ చదువుతున్న పేద విద్యార్థినికి 4 వేలు నగదు కాపు సేవా సంఘం తరపున అందజేశారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ సేవా కార్యక్రమాలలో బాగంగా పేద విద్యార్థికి చదువు నిమిత్తం కాపు సేవా సంఘం తరపున అందజేసినట్లు తెలిపారు కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరుకొంట్లున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాపు సంఘం అధ్యక్షులు ఇక్కుర్తి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## దళితులకు న్యాయం చేయండి: గోచిపాతల చిన్నబాబు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: ఉమ్మడి ప్రకాశం జిల్లా మార్కాపురం జిల్లా కనిగిరి మండలం ఎన్.గొల్లపల్లి గ్రామం గత ప్రభుత్వంలో నిరుపేదలకు జగనన్న ఇళ్ల పట్టా పంపిణీ కార్యక్రమ ంలో కొన్ని ప్లాట్ నెంబర్ అవకతవకలు గతంలో ఉన్న వీఆర్వో వల్ల రెండు కులాలకి వర్గ పోరిలా మారింది. ఈ విషయ ంపై సమగ్రమైన విచారం జరిపి ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త కోర్టుకి, ఏపీ స్టేట్ ఎస్సీ కమిషన్‌కి అసలు రికార్డు ఎవరిది అనేది సమాచార కమిషన్కు సమగ్రమైన విచారణ చేసి ఎవరి అర్హత బట్టి భూమి వారికి హక్కులు కల్పించాల న్నారు. గత ప్రభుత్వంలో జరిగిన అవకతవక లను సరిచేసి ఎస్సీ ఎస్టీ బీసీకి రాజకీయంగా కాకుండా సమన్యాయం చేయా లని ఏపీ దళిత వేదిక ప్రకాశం జిల్లా అధ్యక్షులు గోచిపతల చిన్నబాబు గ్రామస్తులను విచారించి మాదిగ కులస్తులపై భూ దౌర్జన్యం జరిగిన అనుకోకుం డా ఎలాంటి తీవ్రమైన కార్యక్రమం జరిగిన సామాన్య ప్రజల కోసం భారత రాజ్యాంగం ప్రకారంగా చట్టపరమైన న్యాయపరమైన ముం దడుగులో ఉండి దళిత వర్గాలకు సమానం న్యాయం చేయాలని న్యాయం కొరకు పోరాటం చేస్తున్నారు. ఈ సందర్భంలో ఎన్ని బెదిరింపులు వచ్చినా భయపడనని గోచి పాతల చిన్నబాబు అంబేద్కర్ ఆలోచన విధానాల్లో బాబు జగజ్జీవన్ రామ్ ఆశయాలకు అనుకూలంగా పనిచేయడం జరుగుతుంది. దళితులకు ఎల్లవే ళలా అందుబా టులో ఉంటాము సమన యం జరిగేంతవరకు పోరాటంజై భీమ్ గోచిపాతచిన్న బాబు తెలిపారు.



## వివాహ వేడుకలో రవికుమార్

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కోవిలంపాడు గ్రామానికి చెందిన పంచాయతీ ప్రముఖులు, మండల టిడిపి నాయకులు ఆర్.కె.వలి సోదరుడు ఖాశింపీరా కుమార్తె వివాహం సందర్భంగా జరిగిన వేడుకల్లో మండల జనసేన నాయకులు గూడంశెట్టి రవికుమార్, పలువురు పాల్గొని పెండ్లికుమార్తెను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. గూడంశెట్టి రవికుమార్, ఆర్.కె.పీరా కుటుంబ సభ్యులు, పలువురు అభిమానులు పాల్గొన్నారు.

## ఆధునిక పరిజ్ఞానంతో పాటోగ్రఫీ రంగంలో రాణించాలి



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల ప్రగతి ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ ఆదివారం సమావేశానికి హాజరైన ఫోటోగ్రాఫర్, వీడియో గ్రాఫర్స్. రానున్న కాలంలో పరిజ్ఞానం ఎంతో ముందుకు సాగుతుందని అదే రీతిలో ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ రంగం కూడా ఆధునిక పరికరాలతో పరిజ్ఞానంతో కూడిన ఫోటోగ్రఫీ రంగం రానున్నదని వీటి యొక్క పరిజ్ఞానాన్ని ఫోటోగ్రాఫర్స్ మరి వీడియో గ్రాఫర్స్ ముందుగానే తెలుసుకొని ఫోటోగ్రఫీ రంగాన్ని మరింత ఆధునికంగా తీర్చిదిద్దుకుంటా ముందుకు సాగాలని బాపట్ల ప్రగతి ఫోటోగ్రాఫర్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షులు సుధాకర్ అన్నారు. ఆదివారం ఫోటోగ్రఫీ సంఘం యొక్క స్థితిగతులు మరియు ఆధునిక పరిజ్ఞానం ఫోటోగ్రఫీ రంగం యొక్క పరిస్థితుల అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సదస్సులో ఫోటోగ్రాఫర్స్ మరియు వీడియో గ్రాఫర్స్ ఫోటో రంగం యొక్క పరిస్థితులను చర్చించుకున్నారు ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్స్, వీడియో గ్రాఫర్స్ డిజైనర్స్ వీడియో ఎడిటర్స్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలకు కొత్త బోర్డులు




పుల్లలచెరువు, మేజర్ న్యూస్: మార్కాపురం జిల్లా అమల్లోకి వచ్చిన తరువాత పుల్లలచెరువు మండల పరిపాలనలో చురుకుదనం కనిపిస్తోంది. జిల్లా పునర్వ్యవస్థీకరణలో భాగంగా మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో ఇప్పటివరకు ఉపయోగిస్తున్న ప్రకాశం జిల్లా పేరును తొలగించి మార్కాపురం జిల్లా పేరును నమోదు చేసే కార్యక్రమం ఆదివారం ప్రారంభమైంది. మొదటగా తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయ బోర్డులు అధికారికంగా మార్చారు. అనంతరం వ్యవసాయ శాఖ, ఆరోగ్య కేంద్రం, విద్యాశాఖ, పశుసంవర్ధక శాఖ, గ్రామ వార్డు సచివాలయాల్లో కూడా కొత్త జిల్లాకు అనుగుణంగా మార్పులు పూర్తయ్యాయి. డిప్యూటీ తహసీల్దార్ పుల్లా రెడ్డి, ఎంపీడీవో మరియదాసు మాట్లాడుతూ కొత్త జిల్లా అమలుతో పరిపాలన మరింత వేగవంతమవుతుంది. అవసరమైన అన్ని గుర్తింపు మార్పులు మరో కొద్ది రోజుల్లో పూర్తవుతాయి అని తెలిపారు. కొత్త జిల్లా ఏర్పాటు నేపథ్యంలో ప్రభుత్వ విభాగాల్లో జరుగుతున్న మార్పులు ప్రజల్లో ఆసక్తిని పెంచుతున్నాయి. పుల్లలచెరువులో పరిపాలనా వ్యవస్థ మార్కాపురం జిల్లా ఏర్పాటుతో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోంది.

## ట్రంప్ చేస్తున్న దాడిని ఖండించండి




ఒంగోలు, మేజర్‌న్యూస్: దక్షణ అమెరికాలో ఒక దేశమైన వెనిజులా దేశంపై అమెరికా సామ్రాజ్యవాది, యుద్ధనేత డోనాల్డ్ ట్రంప్ చేస్తున్న నిరంకుశ దాడిని ఖండించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ప్రకాశం జిల్లా కార్యదర్శి సి.ఎస్.సాగర్ కోరారు. వెనిజలా పై అమెరికా సాగిస్తున్న మారణ హోమాన్ని ఆపాలని కోరుతూ ఈరోజు ఒంగోలులోని ప్రకాశం భవనం ముందు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈకార్యక్రమం ఉద్దేశించి జిల్లాకార్యదర్శి సి.ఎస్.సాగర్ మాట్లాడుతూ గత రెండు రోజుల నుంచి వెనిజులా దేశం పై అమెరికా దేశానికి చెందిన సైన్యం భీకరమైన బాంబులను కురిపిస్తూ, వెనిజులా సైనిక స్థావరాలను ధ్వంసం చేస్తూ ఆ దేశాన్ని ఆక్రమించుకోవాలని చూడటం దుర్మార్గం అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా కొన్ని దేశాలు వెనిజులాకు అండగా ఉన్నాయని, భారత ప్రభుత్వం కూడా అటువంటి దేశాలకు అండగా ఉండి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ప్రగతిశీల మహిళా సంఘం నేత పద్మ, పిడిఎస్‌యు నేత రాజశేఖర్, చొప్పర జాలన్న, పద్మ, హనుమంతరావు, దారా సుబ్బారావు, దాసరి వెంకటేష్, తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

## హెల్పింగ్ హ్యాండ్ చేయూత అభినందనీయం



మార్టూరు, మేజర్‌న్యూస్: హెల్పింగ్ హాండ్స్ మార్టూరు వారి ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన ఒక పేద కుటుంబానికి, క్యాన్సర్ వ్యాధితో కుమిలిపోతున్న ఒక పేద మహిళకు రూ.20 వేలు రూ ఆర్థిక సహాయం అందించారు.అదేవిధంగా మార్టూరు మండలం జొన్న తాళి గ్రామానికి చెందిన చిట్టిబోయిన అంజయ్య, వెంకాయమ్మ దంపతులు గత కొంతకాలంగా జన్నతాళి గ్రామంలోని ఒక పూరి గుడిసెలో నివసిస్తున్నారు. వారికి రూ.10 వేలు ఆర్థిక సహాయం,25 కిలోల బియ్యం బస్తా మరియు నిత్యవసర సరుకులు అందించారు. హెల్పింగ్ హాండ్స్ మార్టూరు వారి సేవా దృక్పథంతో మార్టూరు మండలం రాజుపాలెం గ్రామంలో అసిస్ట్ కాలనీలో నివసిస్తు కొంత కాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న గుంజి నాగేంద్రమ్మ అను ఒక పేద మహిళకు రూ.7వేలు నిత్యవసర సరుకులు 25కిలోల బియ్యం బస్తా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు పఠాన్ ఖాదర్ వలి, కేబుల్ బాషా, జాష్టి సాంబశివరావు,పుట్టా అయ్యప్పస్వామి, కే.హరిబాబు (రిటైర్ ఎస్సై), సకల ఆంజనేయులు, బొల్లాపల్లి పౌలు, తిరుమల శెట్టి శ్రీను, అమ్మ ఆశ్రమం చందు, పఠాన్ షబీర్ మెకానిక్, శిల్ప కోటీశ్వరరావు, షేక్ హబీబ, చిమ్మిరి బండ అల్లాబక్ష, గ్రామ స్థానికులు వి.అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మండలస్థాయి ప్రతిభ పరీక్షల్లో ఐదుగురు విజేతలు




పంగులూరు, మేజర్‌న్యూస్: విద్యార్థులలో ప్రతిభను వెలికి తీయుటకు పదోన్నతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతిభా పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని పంగులూరు జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమేపల్లి శ్రీనివాస రావు అన్నారు. మండల స్థాయి ప్రతిభ పరీక్ష లు పదవ తరగతి విద్యార్థులకు ఆదివారం నిర్వహించారు. మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సోమేపల్లి శ్రీనివాసరావు, ముప్పవరం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుచ్చకాయల ప్రసాదు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు సోమేపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ 62 మంది విద్యార్థులకు గాను 57మంది విద్యార్థులు హాజరైనారన్నారు. విశ్రాంత వ్యాయామ బోడెంపూడి శంకర్ చీఫ్ సూపర్డెంట్‌గా వ్యవహరించగా, విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు బొడెంపూడి శంకర్ చీఫ్ సూపరింటెండెంట్‌గా వ్యవహరించగా, ఉపాధ్యాయులు రావి శ్రీనివాసరావు, ఆరె లక్ష్మయ్య, పి.శ్రీను, గాదె అశోక్ రెడ్డి, రోటరీ క్లబ్ పంగులూరు అధ్యక్షులు విశ్రాంత ప్రొఫెసర్ బత్తుల వీరాన్నారాయణ ఈ కార్యక్రమంలో పాల్గొనటం జరిగింది. కోటపాడు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వడ్లమూడి వేణుబాబు, ఇన్విజిలేటర్‌గా విధులు నిర్వహించారు. మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన ఐదుగురు విద్యార్థులకు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం రు.10000లు, రెండవ సంవత్సరం రు.10 000లు ఆర్థిక సహాయం అందజేస్తామని ఫౌండేషన్ డైరెక్టర్‌లు ధూళిపాళ వీరనారాయణ, బోడెంపూడి జయశంకర్‌లు ఒక ప్రకటనలో తెలియజేశారు. మండలంలోని అన్ని 6 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల నుండి మొత్తం 57 మంది విద్యార్థులు హాజరైనారు. ప్రతి సంవత్సరం ఇచ్చే 5రెగ్యులర్ మెరిట్ స్కాలర్‌షిప్‌లకు అదనంగా, చందలూరు గ్రామానికి చెందిన ప్రధానోపాధ్యా యులు పెంట్యాల గంగాధర్ అందించిన విరాళంతో తదుపరి ఉత్తమ విద్యార్థికి కూడా స్కాలర్‌షిప్ ప్రదానం చేయబడుతుంది. దీంతో ఈ 4వ సంవత్సరంలో మొత్తం 6 స్కాలర్‌షిప్‌లు అందజేస్తామన్నారు.

# ఎస్టియు నూతన జిల్లా కార్యవర్గం ఎంపిక



గిద్దలూరు మేజర్ న్యూస్: ఇటీవల నూతన జిల్లాగా ఆవిర్భవించిన మార్కాపురం జిల్లాకు ఎస్టియు జిల్లా అధ్యక్షుడుగా టి.కె.ఎస్.ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా ఆర్.దేశానాయక్,ఆర్థిక కార్యదర్శిగా సిహెచ్.గాలెయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని జిల్లా ఇన్చార్జి,ఎన్నికల పరిశీలకుడు పిరమణారెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే.ఎర్రయ్య, బి.వెంగళరెడ్డిలు తెలిపారు. ఆదివారము మార్కాపురంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల యందు నిర్వహించిన మొదటి కార్యవర్గ సమావేశంలో ఈ ప్రకటన జరిగింది.ఉమ్మడి ప్రకాశం జిల్లాశాఖ కౌన్సిల్ నిర్ణయం మేరకు నూతన జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. జిల్లాశాఖ అధ్యక్ష,ప్రధాన, ఆర్థిక కార్యదర్శులతో పాటు జిల్లా గౌరవాధ్యక్షుడుగా రామదాసు జిల్లా గౌరవ సలహాదారులుగా ఎస్ రాఘవరెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా యూసఫ్ షరీఫ్,వెంకటేశ్వరరెడ్డి, ప్రసాదరావు, ఖాదర్ భాష,జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శులుగా రామచంద్రారెడ్డి, దస్తగిరి, మల్లికార్జున, ఖాసింవలి, జయశ్రీ, ఉపాధ్యక్షులుగా తిరుపాలు, శ్యామలాదేవి, మేరీ క్యారీలియాన్, నబీఖాన్, రామకృష్ణ మోహన్, జిల్లా కార్యదర్శులుగా గురవయ్య, రమేష్ బాబు, శ్రీలత, సోఫియా రాణి, మాలకొండ నాయక్,మేకల మోహన్ రావు,జిల్లా ఆర్థిక కమిటీ సభ్యులుగా వెంకటయ్య, వెంకటేశ్వర్ రెడ్డి,వేణుగోపాల్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. నూతనంగా ఎన్నికైన జిల్లాశాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ప్రసాద్, దేశానాయక్‌లు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం, ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం శక్తి వంచన లేకుండా పని చేస్తామన్నారు. రాష్ట్ర సంఘం అప్పజెప్పిన బాధ్యతలను సీనియర్ల సహకారంతో సక్రమంగా నెరవేర్చి జిల్లాలో ఎస్టీయును ముందు వరసలో నిలపడానికి తమ శాయశక్తుల ప్రయత్నిస్తామన్నారు.12వ పి.ఆర్.సి, మధ్యంతర భృతి, సిపిఎస్ రద్దు,టెట్ నిబంధన, బకాయిల చెల్లింపులపై త్వరలో ఉద్యమ కార్యాచరణ చేపడుతామన్నారు. జిల్లాలోని 21 మండలాల చందలి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సమస్యలపై తమను సంప్రదిస్తే వారి సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ ప్రధాన బాధ్యులు నరసింహారెడ్డి బీసీహెచ్ వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు ఇబ్రహీం రామదాసు, రాష్ట్ర కౌన్సిలర్లు తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గోరంట్ల వెంకన్న ఓరియంటల్ కళాశాల పూర్వ విద్యార్థి సంఘం ఆవిర్భావం



ఒంగోలు, మేజర్‌న్యూస్: తిమ్మసముద్రం శ్రీ గోరంట్ల వెంకన్న కళాశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమావేశం జరిగింది. గోరంట్ల వెంకన్న ట్రస్ట్ ఆనువంశిక ధర్మకర్త గోరంట్ల పెద్ద వీరయ్య ఆధ్వర్యంలో శ్రీ గోరంట్ల వెంకన్న ఓరియంటల్ కళాశాల విద్యార్థి సంఘం ఆవిర్భవించింది. ఈ సంఘానికి అధ్యక్షులుగా గోరంట్ల చినరామయ్య, కార్యదర్శిగా డాక్టర్ అన్నదానం హనుమత్ ప్రసాద్, సంయుక్త కార్యదర్శిగా సిహెచ్ వీరాంజనేయులు ప్రచార కార్యదర్శిగా బి.వీరేశ్వర శాస్త్రి మహిళా కార్యదర్శిగా ఎ.సునీత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీ.రామకృష్ణారెడ్డి కోశాధికారిగా నియమితులయ్యారు. 18 మంది సభ్యులతో కార్యవర్గం ఏర్పడింది. ఈ సంఘానికి డాక్టర్ నూనె అంకమ్మరావు గౌరవాధ్యక్షులుగా, కలవకూరి రంగారావు, గాదెంశెట్టి శ్రీనివాస్‌లు ఉపాధ్యక్షులుగా, బృందావనం వెంకటరమణాచార్యులు, యం.కృష్ణ కిషోర్ గౌరవ సలహాదారులుగా నియమితులయ్యారు. కార్యవర్గ సభ్యులుగా డాక్టర్ నాదెండ్ల శ్రీమన్నారాయణ, బత్తుల పద్మ, పఠాన్ మహమ్మద్ వలి, ఎన్.నాగ మారుతి, పతకమూరి మాధవరావు, ధర్మవరపు వేణుగోపాలరావు, దుర్భా కౌండిన్య సాయి తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని ట్రస్ట్ చైర్మన్ అభినందించారు. కళాశాల అభివృద్ధికి అన్ని విధాల సహకరించాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.రామచంద్రరావు కోరారు. ఈ సందర్భంగా కళాశాల పూర్వ విద్యార్థులందరూ కలిసి కళాశాల అభివృద్ధికి సుమారు పదిలక్షలకు పైగా విరాళాలను ప్రకటించారు.


## స్వచ్ఛ సంక్రాంతి గ్రామసభలను జయప్రదం చేయండి

పంగులూరు, మేజర్‌న్యూస్: మండలంలోని అన్ని గ్రామ పంచాయితీలలో సోమవారం స్వచ్ఛ సంక్రాంతి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారిని కె.స్వరూపరాణి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.స్వరూపరాణి మాట్లాడుతూ స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో రోడ్ల వెంట ఉన్న చెత్త కుప్పలు, మురికి కాలువలు పరిశుభ్రం చేసి గ్రామాలను పరిశుభ్ర మైన వాతావరణంలో ఉంచడమే ఈ గ్రామసభల ముఖ్య ఉద్దేశమన్నారు. ఉపాధి హామీ కార్యక్రమం పని దినాలను 100 రోజుల నుండి 125రోజులకు పెంచడం ఉపాధి హామీ పనితీరు తదితర విషయాలపై గ్రామ సభలో చర్చించడం జరుగుతుందన్నారు. ఆన్ లైన్ లో ఇంటి పన్నుల చెల్లింపుపై గ్రామ సభల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. గ్రామాల్లో జరిగే గ్రామసభల కోసం గ్రామస్థాయిలో ప్రత్యేక అధికారులను నియమించామన్నారు. ఈ గ్రామ సభలను మండల ప్రజలు వినియోగించుకోవాలన్నారు.

## అబాకస్‌లో విక్రమ్ హైస్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ

– ప్రశంసాపత్రం, షీల్డ్‌తో అభినందనలు –

ఒంగోలు, మేజర్‌న్యూస్: అబాకస్‌లో విక్రమ్ హైస్కూల్ విద్యార్థులు సత్తాను చాటారు. అద్భుత ప్రతిభను కనబర్చిన పి. వెంకట లోకేష్ 1వ తరగతి, టి. హేమ శ్రీలక్ష్మీ 5వ తరగతి విద్యార్థులకు ప్రశంసాపత్రం, షీల్డ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా అబాకస్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులను స్కూల్ కరస్పాండెంట్ చిరంజీవి, డైరెక్టర్ నరేంద్ర, ఉపాధ్యాయ బృందం అభినందించారు.



## మినీ అంగన్వాడీ కార్యకర్తలు మెయిన్ కార్యకర్తలుగా నియామక పత్రాలు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఒంగోలు లోని సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ కార్యాలయంలో ఆది వారం మద్దిపాడు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని 9 మంది మినీ అంగన్వాడీ కార్యకర్తలకు ప్రధాన అంగన్వాడీ కార్యకర్తల నియామక పత్రాలను ఎమ్మెల్యే విజయ్ కుమార్ పంపిణీ చేశారు. మద్దిపాడు, చీమకుర్తి, సంతనూతలపాడు మండల పరిధిలోని తొమ్మిది అంగన్వాడీ మినీ కార్యకర్తలకు ప్రధాన అంగన్వాడీ కార్యకర్తల నియామక పత్రాలను సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ ఈ సందర్భంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని మద్దిపాడు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ పి.ఆర్.ఇవాంజిలిన్ పర్యవేక్షంచారు. ఈ కార్యక్రమంలో మండలాల అంగన్వాడీ సూపర్వైజర్లు డి.సావిత్రి, పి.నాగలక్ష్మి, సిహెచ్. శైలజ, రాష్ట్ర టిడిపి కార్యదర్శి అడకా స్వాములు, రాష్ట్ర పొగాకు ఉత్పత్తిదారుల సహకార సమైక్య చైర్మన్ మండవ జయంతి బాబు, సంతనూతల పాడు, మద్దిపాడు మండలాల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు, ఉప్పుగుండూరి నాగేశ్వర రావులు, ఒంగోలు నగరపాలక సంస్థ 39 డివిజన్ అధ్యక్షులు కొల్లా మహేష్, టిడిపి నాయకులు రాయపాటి శ్రీనివాసరావు, ముప్పవరపు ధనలక్ష్ములు, జనసేన పార్టీ నాయకులు సాయి తదితరులు పాల్గొన్నారు.

## రహదారి భద్రత మాస ఉత్సవాల్లో ఎంవిఐ మాధవరావు



సూర్య ప్రతినిధి మార్కాపురం, మేజర్‌న్యూస్: 37వ జాతీయ రహదారి భద్రత మాస ఉత్సవాలు 30 రోజులపాటు ఈనెల ఒకటో తేదీ నుండి 31 వ తేదీ వరకు శిక్షణతో భద్రత సాంకేతిక ద్వారా పరివర్తన నినాదంతో ఆదివారం మార్కాపురం జిల్లా మార్కాపురం రైల్వే స్టేషన్, కారు స్టాండ్ నందు మార్కాపురం జిల్లారవాణా శాఖ అధికారి కుమారి చందన ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని మాధవరావు తెలిపారు. కార్లు మోటార్ సైకిల్ వాహన చో ధకులు వాహనాలు నడిపేటప్పుడు అతివేగంగా కాకుండా ప్రాణ భద్రత కోసం ప్రమాదాలు జరగకుండా వాటి నివారణ కోసం రహదారిపై ప్రతి వాహనదారుడు తగు భద్రతలు పాటించి ప్రమాదాల నివారణకు బాధ్యతగా వాహనాలను నడపాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మాధవరావు సూచించారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదని కార్లు నడిపే డ్రైవర్లు విధిగా సీటు బెల్టు పెట్టుకోవాలని అతివేగంగా వెళ్లకుండా ప్రభుత్వ నిబంధనలను పాటించి ప్రతి ఒక్కరు ప్రమాదాలు జరగకుండా ప్రభుత్వ విధానాలు పాటించాలని వాహనాలు నడిపేటప్పుడు సెల్ఫోన్లో మాట్లాడుతూ వాహనాలు నడపరాదని ఆయన అన్నారు. వాహన చోదకులు వాహనాలు నడుపుతున్న సమయంలో వాహనాలకు సంబంధించిన ఆర్‌సి ఇన్సూరెన్స్ డ్రైవింగ్ లైసెన్స్ పొల్యూషన్ సర్టిఫికెట్స్ ప్రతి డ్రైవరు విధిగా వెంట తెచ్చుకోవాలని మోటార్ వాహనాల ఇన్స్పెక్టర్ మాధవరావు తెలిపారు. విధివిధానాలను పాటించకపోతే వాహనాల తనిఖీ సమయంలో చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని సున్నితంగా హెచ్చరించారు. ప్రభుత్వం ప్రతి ఒక్కరి ప్రాణ భద్రతకు అందరి శ్రేయస్సు కోసం ప్రతి వాహనదారుడు తెలుసుకునే విధంగా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అందరూ ఈ పద్ధతులు పాటించాలని మాధవరావు కోరారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం కార్యాలయ సిబ్బందితోపాటు వాహనదారులు పాల్గొన్నారు.

## హ్యాపీ సండే 27వ వార్డులో నిర్వహించిన పురపాలక సంఘం



బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు, బాపట్ల జిల్లా కలెక్టర్ వి. వినోద్ కుమార్ ఆదేశాలతో, బాపట్ల ఎమ్మెల్యే.వేగేశన నరేంద్రవర్మ సూచనల మేరకు మునిసిపల్ కమిషనర్+.రఘునాధ రెడ్డి ఆధ్వర్యంలో బాపట్ల పట్టణంలో 'హ్యాపీ సండే' కార్యక్రమాన్ని పట్టణంలోని 27వ వార్డు పరిధిలో ఎల్ఐసీ ఆఫీస్ రోడ్ ,మార్కెట్ ప్రాంతంలో ఆదివారం అట్టహాసంగా జరిగినది.మొదట జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమం ప్రారంభమయినది .పట్టణ ప్రజలకు వినోదంతో పాటు మానసిక ఉల్లాసం కల్పించడం, భారతీయ సంస్కృతిఉసాంప్రదాయాలపై అవగాహన పెంపొందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన భారతీయ సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు కార్యక్రమానికి ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. చిన్నారుల ప్రతిభ, శ్రమతో కూడిన నృత్యాలు అక్కడి ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అలాగే ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ఆలపించిన సినీ గీతాలు, భక్తి గీతాలు కార్యక్రమానికి ప్రత్యేక శోభను చేకూర్చాయి. ఈ కార్యక్రమములో పట్టణ ప్రణాళిక అధికారి సర్వేపల్లి మల్లికార్జున రావు , జిల్లా సైన్స్ అధికారి సాధిక్ ,శానిటరీ ఇన్స్పెక్టర్ చేవూరి కరుణ గారు పురపాలక సిబ్బంది మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే ఉగ్రకు మన్నేపల్లి అభినందనలు

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం అధ్యక్షులుగా శనివారం రాత్రి ప్రమాణస్వీకారం చేసిన కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డికి మండల టిడిపి సీనియర్ నాయకులు మన్నేపల్లి శ్రీనివాసులు ప్రత్యేక అభినందన శు భాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ఉగ్రకు కలియుగదైవం వెంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని అందజేసి ఒంగోలు పార్లమెంట్ పరిధిలో టిడిపి తిరుగులేనిశక్తిగా మరింత అభివృద్ధి చెందాలని రానున్న రోజుల్లో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని కోరుకుంటున్నట్లు తెలిపి పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు ఉగ్రనరసింహారెడ్డికి శు భాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్రను కలిసినవారిలో మన్నేపల్లిశ్రీనివాసులు,ఎస్పీ నాయుడు, పలువురు నాయకులు,అభిమానులు ఉన్నారు.

## నెమలిగుండ్ల పాలక మండలి ప్రమాణ స్వీకార ఆహ్వానం



రాచర్ల, మేజర్‌న్యూస్: శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు నూతన పాలక మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమం నేడు ఉదయం 11.30 గంటలకు ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు ముత్తుమల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో సిద్ధం నరసింహులు పాలక మండలి చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి రంగనాయక స్వామి భక్తులు, గ్రామ ప్రజలు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు విచ్చేసి, మీ ఆశీస్సులు నూతన పాలక మండలికి అందించి, కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని మనసారా కోరుతున్నాము. తిరుపాల్ యాదవ్ టి.డీ.పీ గ్రామ కమిటీ అధ్యక్షులు,జెట్టి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ బొల్లవరం ఆదినారాయణ, టీడీపీ సీనియర్ నాయకులు సిద్ధం చిన్న నరసిం హులు, కమిటీ సభ్యులు ప్రకటనలో తెలిపారు.



## సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన


నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండలంలోని అముదాలపల్లి పంచాయతీ బాపయ్య నగర్‌లో రూ.10 లక్షల జడ్పీ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ఆదివారం జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు.ఈ సీసీ రోడ్డు నిర్మాణంతో బాపయ్య నగర్ వాసులకు రాకపోకల సౌకర్యం మెరుగుపడుతుందని తెలిపారు.పనులు నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షుడు పందరబోయిన శ్రీనివాసరావు, టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు మరక నాగరాజు, సర్పంచ్ నర్రా కృష్ణ, ఎంపీటీసీ ముసలారెడ్డి, పందరబోయిన వెంకటేశ్వరరావు (టీచర్), టీడీపీ నాయకులు కుమారస్వామి, బెల్లంకొండ ఆదిశేషు, నర్రా వెంకటేశ్వరరావు, బన్నీ, కన్నెటి శ్రీనివాసరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేషనల్ గేమ్స్ కబడ్డీకి విద్యార్థులు ఎంపిక





చిన్నగంజాం, మేజర్ న్యూస్: 69వ నేషనల్ ఛాంపియన్ షిప్ అండర్ 17 కు చిన్నగంజాం మండలం శాంతి నగర్ కు చెందిన శ్రీనివాస్ రెడ్డి మరియు అండర్ 14 కు మూల గానివారి పాలెంకు చెందిన భోగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి ఎంపికయ్యారు. శ్రీనివాసరెడ్డి స్థానిక సత్యం హైస్కూల్లో పదో తరగతి చదువుతున్నాడు. వేణుగోపాల్ రెడ్డి స్థానిక జిల్లా పరిషత్ చిన్నగంజాం హైస్కూల్లో 8వ తరగతి చదువుతున్నాడు. అండర్ 14 కి ఎంపికైన భోగి రెడ్డి వేణుగోపాల్ రెడ్డి నవంబర్ 22 నుంచి 24 వరకు మచిలీపట్నంలో జరిగిన డిస్టిక్ చాంపియన్షిప్ లో ఉమ్మడి ప్రకాశం జిల్లా తరఫున, ప్రతిభ కనపరిచి, నేషనల్ గేమ్స్ కు ఎంపికయ్యాడు. అండర్ 14 ఈనెల 6, 7, 8 తేదీల్లో చత్తీస్గఢ్ రాష్ట్రంలోని దుర్గ్ గ్రామంలోజరిగే పోటీల్లో పాల్గొంటారు. అండర్ 17,ఈనెల 7, 8, 9, 10, 11 తేదీల్లో తెలంగాణ రాష్ట్రంలోని ఎదుళ్లబయ్యారంలో జరిగే పోటీల్లో పాల్గొంటారు. స్థానిక బాల కోటేశ్వర స్పోర్ట్స్ క్లబ్బులో గత రెండు సంవత్సరాలుగా వీరిద్దరూ శిక్షణ పొందుతున్నారు. ఈ సందర్భంగా బీకే స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు గిరిబాబు మరియు సత్యం హై స్కూల్ కరస్పాండెంట్ హరినాథ్ జిల్లా పరిషత్ హై స్కూల్ చిన్నగంజాం హెడ్మాస్టర్ శ్రీనివాస్ రెడ్డి వీరిని అభినందించారు.



## దామచర్ల పూర్ణచంద్రరావుకు జన్మదిన శుభాకాంక్షలు

కొండపి, మేజర్‌న్యూస్: కొండేపి నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకులు దామచర్ల పూర్ణచంద్ర రావు పుట్టినరోజు సందర్భంగా ఆదివారం కొండేపి గ్రామానికి చెందిన యూత్ ఆధ్వర్యంలో ఒంగోలులోని ఆయన నివాస ంలో కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో బూదవాటి కిరణ్ నాని తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత పంచాయతీ కార్యదర్శి మృతి



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి సూర్యదేవర పిచ్చయ్య(90) ఆదివారం మృతి చెందారు.పిచ్చయ్య గతంలో జమ్ములపాలెం, గంగడి పాలెం, కంకటపాలెం,పెనుమూడి, ఇంటూరు గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహించి పదవి విరమణ అయ్యారు. సొంత గ్రామమైన కొల్లూరులో నే నివాసము ఏర్పాటు చేసుకున్నారు.పెన్షన్ దారుల సంఘంలో అనేక పదవులు నిర్వహించి పలు సామాజిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని పెన్షన్ దారుల నూతన నిర్మాణానికి కృషి చేశారు. కొల్లూరు గ్రామంలోని మన్నె భాస్కరరావు, పసి, శివాజీ,గద్దె నాగేశ్వరరావు, తదితరులు భౌతిక కాయాన్ని సందర్శించి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు.